మీ ఇంటికి మీరు దూరంగావున్నా స్వంత ఇంటిలో వున్నట్లు అనుభూతిని కల్గించే స్థలం
న్యూ ప్యారడైజ్ హోటల్
(ఉన్నత శ్రేణికి చెందిన బోర్డింగ్ మరియు లాడ్జింగ్)
అన్నిహోట్లకు దగ్గరగా నగరమధ్యన వున్నది.
అతి సమంజసమైన ఛార్జీలు
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్.
(B. N. P.)

Regd No H-634 200681 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad

Iris Inks for ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి
తయారు చేయువారు:
Research Chemical Laboratories
Madras-4, Bangalore-3, New Delhi-1

ఒరిస్సాలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపు

బలా బలాల పోటీలో ప్రతి పక్షాలపై 2 ఓట్ల మెజారిటీ

అప్రోప్రియేషన్ బిల్లు ఆమోదం

భువనేశ్వర్, మే 5

ఒరిస్సా అసెంబ్లీలో నేడు అప్రోప్రియేషన్ బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ఓట్ల మెజారిటీతో విజయం సాధించినది.

ప్రభుత్వానికి అనుకూలంగా 68 మంది ఓటు చేయగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా 66 మంది ఓటు చేశారు. జార్ఖండ్ పార్టీకి చెందిన ఐదుగురు సభ్యులు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు చేశారు.

ఒరిస్సా అసెంబ్లీ సభ్యులు మొత్తం 186 మందిలో మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ అమూల్ సింగ్ దేవ్ ఒక్కడే నేడు అసెంబ్లీకి హాజరుకాలేదు.

కాంగ్రెస్ పార్టీ సభ్యులు 68 మంది జార్ఖండ్ పార్టీ సభ్యులు ఐదుగురు తప్పించి మిగతా పార్టీల సభ్యులు-గణతంత్ర పరిషత్, కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ సభ్యులు, ఒక స్వతంత్రుడు మొత్తం 66 మంది ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేశారు.

"రాజ్యాంగ యంత్రాంగానికి భంగం కలుగలేదు"

ఒరిస్సా అరెస్టులపై లోక్‌సభ స్పీకర్ రూలింగ్

న్యూఢిల్లీ, మే 5

ఒరిస్సాలో కొంత మంది ప్రతిపక్షాయకుల అరెస్టువల్ల ఏర్పడిన పరిస్థితికి రాజ్యాంగంలోని 355,356 ప్రకరణాలు వర్తించవని నేడు లోక్‌సభలో స్పీకర్ శ్రీ అనంత శయనం అయ్యంగార్ రూలింగ్ ఇచ్చారు

పై ప్రకరణాలు రాష్ట్రాలలో రాజ్యాంగ రీత్యా ఏర్పాటైన యంత్రాంగానికి భంగం కలిగినప్పుడు వర్తిస్తాయి

ఒరిస్సా అరెస్టులకు సంబంధించి లోక్‌సభలో గత సోమవారం నాడు ప్రవేశపెట్టబడినప్పుడు స్పీకర్ ఇచ్చిన ఆదేశాన్ని పురస్కరించుకొని ఆ విషయం గురించి హోంమంత్రి ఎట్టి ప్రకటన చేయలేదన్న విషయాన్ని గణతంత్ర పరిషత్ సభ్యుడు శ్రీ మహంతి నేడు తనదృష్టికి తేగా, స్పీకర్ పైవిధంగా రూలింగ్ ఇచ్చారు.

పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా శ్రీ రంగా ఎన్నిక

న్యూఢిల్లీ, మే 5

1958-59 సంవత్సరానికిగాను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులుగా శ్రీ రామ్‌సుభాగ్ సింగ్, శ్రీ ఎన్. జి. రంగా, శ్రీ టి. ఎస్. పట్టాభిరామన్ గార్లు నేడు ఎన్నికైనారు.

శ్రీ రామేశ్వర శాంతియా కోశాధిపతిగా ఎన్నుకోబడ్డారు.

లోక్‌సభ సభ్యులు ఎన్నుకొనే రెండు కార్యదర్శుల పదవులకు శ్రీ రామ్ సుభాగ్ సింగ్, శ్రీ ఎన్. జి. రంగా. ఏకగ్రీవంగా ఎన్నుకోబడగా, రాజ్యసభ కాంగ్రెస్ సభ్యులు ఎన్నుకోవలసిన కార్యదర్శి పదవికి శ్రీ పి. టి. టావా శ్రీ పట్టాభి రామన్‌తో పోటీచేసి ఓడిపోయారు. కోశాధిపతి పదవికి శ్రీ శాంతియాతో కలిసి మొత్తం ముగ్గురు పోటీచేశారు.

నగరం అంతటా గోధుమ పిండి, పంచదార తనిఖీ

కేరళ సంఘటనల దృష్ట్యా ముందు జాగ్రత్త నిమిత్తం

హైదరాబాద్, మే 5

కేరళ రాష్ట్రంలో ఇటీవల సంభవించిన విపన్న మరణాలను పురస్కరించుకొని రక్షణ కార్యక్రమంగా స్థానిక మున్సిపల్ అధికారులు ఈ రోజున నగరంలో ప్రతి దుకాణానికి వెళ్ళి ఇతర ప్రాంతాలనుంచి దిగుమతి అయి వచ్చే గోధుమపిండి, రవ్వ, పంచదార మొదలైన సరుకులను తనిఖీచేయటం ప్రారంభించారు

టోకు వ్యాపారస్తులవద్ద పై సరుకులకు సంబంధించిన 'శాంపిల్స్' తీసుకొని పరిశోధనకై హైదరాబాద్ లాబరేటరీలకు పంపటం కూడా జరిగినది. హైదరాబాద్ నగరానికి గోధుమపిండి, రవ్వ ఎక్కువగా బొంబాయి, భోపాల్, ఢిల్లీ ప్రాంతాల నుంచి దిగుమతి అగుచున్నది. పంచదార ఎక్కువగా నిజామాబాద్ నుంచి వస్తున్నది.

ప్రమాద సూచనలేమి లేకపోయినప్పటికి కేవలం ముందు జాగ్రత్త నిమిత్తం ఈ చర్యలుగైకొనబడినవి. హోటళ్ళలో తయారయే ఆహారపదార్థాలపై కూడా మున్సిపల్ అధికారులు పరిశీలన కొనసాగిస్తారు

చక్కెర ఎగుమతులను హెచ్చించే సమస్య

లోకసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, మే 5

చక్కెర ఎగుమతులను హెచ్చించే సమస్య విచారణలో ఉన్నదనీ, ఇందుకు ఏదో ఒక విధమైన చట్టం చేయడం అవసరం కావచ్చునని వ్యవసాయశాఖ డెప్యూటి మంత్రి శ్రీ ఏ. ఎమ్. థామస్ ఈరోజున లోక్‌సభలో శ్రీ సుభాగ్ సింగ్ ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

గత సంవత్సరం సరుకు 4.59 లక్షల టన్నులు నిల్వ ఉన్నదనీ, ఇందువల్ల ఎగుమతులుచేయడం అవసరమవుతున్నదనీ శ్రీ మహావీర్ త్యాగిగారు అన్నారు. చక్కెర ప్రపంచ ధర టన్నుకు 86 పౌండ్లుగా ఉన్నమాట భారత దేశంలో ఎఫ్. ఓ. బి ధర టన్నుకు 51-18-0 పౌన్లుగా ఉన్నమాట నిజమేనా? నిజమైతే చక్కెర ఎగుమతి చేయడంవల్ల వచ్చే నష్టాన్ని ఎవ్వరు భరిస్తారు? అని ఆయన అడిగారు.

సూచనలు చేయాలని చక్కెర మిల్లులవారు కోరబడినారనీ, వాటిలో రెండు సూచనలు ప్రస్తుత సమయమున పరిశీలనలో ఉన్నవని థామస్ తెలిపారు. మొదటి సూచన ఒక కార్పొరేషన్ స్థాపన చక్కెర ఎగుమతి చేయడానికి ఈ కార్పొరేషనుకు అనుమతి ఇవ్వబడుతుంది. నష్టాలు ఫ్యాక్టరీలనుండి రాబట్టబడవని. రెండవ సూచన ప్రతి ఫ్యాక్టరీకి కోటా కేటాయించాలి. ఈ కోటా వారు ఎగుమతి చేయకపోతే వారిపై కొంత అపరాధం విధించాలి ఇందుకుగాను ప్రభుత్వ వర్తక సంస్థను (స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషను) ఉపయోగించుకునే విషయం గూడా ప్రభుత్వం వారు పరిశీలించారు. కాని ఆ సంస్థకు రెండు చేతులనిండా పని ఉండడం వల్ల ఆ సంకల్పం మానివేయడమైంది అని శ్రీ థామస్ అన్నారు

ఎగుమతుల వల్ల చక్కెర ధర పెచ్చుతుందనే భయం దేశమంతటా యేర్పడి ఉన్నదని శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ చెప్పుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం విచారణలో

(మిగతా 4వ పేజీలో)

తిరుగుబాటు దారుల రాజధాని పతనం

జకార్తా రేడియో ప్రకటన

జకార్తా, మే 5

ఇండోనేషియా ప్రభుత్వ సేనలు పశ్చిమ సుమత్రాలో తిరుగుబాటు దారుల రాజధాని అయిన బుకిట్‌టింగి పట్టణాన్ని ఆక్రమించుకొన్నాయని జకార్తారేడియో నేడు ప్రకటించినది.

పట్టణాన్ని ప్రభుత్వ సేనలు స్థానిక కాలమానం ప్రకారం నిన్న ఉదయం 10 50 గంటలకు ఆక్రమించుకొన్నాయని రేడియో ప్రకటన తెలిపినది.

జకార్తాలో ఈ రోజున సైనికశాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలోకూడా ఏప్లవాదుల రాజధాని బుకిట్‌టింగిను ప్రభుత్వ సేనలు వశపరచుకొన్నాయని, ఇప్పుడు తుడిచి వేత కార్యక్రమం జరుగుతున్నదని తెలుపబడినది.

తిరుగుబాటు దారుల కంచు కోటలుగా భావించబడుతున్న కేంద్రాలలో ఒకటైన బుకిట్‌టింగ్ పట్టణంపతన మవటంతో పశ్చిమ సుమత్రాలో విప్లవవాదుల కేంద్రలన్నీ ప్రభుత్వ సేనల వశమైనట్లే

ఇండోనేషియా ప్రభుత్వం కమ్యూనిజం వైపు మొగ్గుతున్నదనే నెపంతో పశ్చిమసుమత్రాలో కొందరుఅసంతృప్త సైనికాధికారులు గత మార్చిలో విప్లవం లేవదీశారు

బుకిట్‌టింగ్‌లో ఉన్న ప్రభుత్వ సేనల కమాండర్ కల్నల్ జాని మధ్య సుమత్రా పోలీసు ఉద్యోగులు, సివిల్ ఉద్యోగులు అందరూ తిరిగి పనిలో చేరాలని విజ్ఞప్తి చేశారని సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు. ప్రభుత్వం "యుద్ధం" చేయరంతేదని, విప్లవవాదులు తీసుకువచ్చిన విభేదాలను తొలగించి వేయడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నదని ఆయన ప్రకటించాడట.

ఏప్రిల్ 17 నుంచి మన్న సుమత్రాలో ప్రభుత్వం వశపరచుకున్న పట్టణాలన్నిటిలోను తిరుగుబాటు దారులు లేకుండా చేశాము కల్నల్ జాని అన్నారు.

తిరుగుబాటుదార్ల ప్రధాని పలాయనం

బుకిట్‌టింగ్ పతనమైన తరువాత పోటీ ప్రభుత్వ ప్రధాని జపుద్దీన్ తన అనుచరులతో పశ్చిమ సుమత్రా కీకారణ్యాలకు పలాయనమైనట్లు వార్తలు చెరుతున్నవి. బుకిట్‌టింగ్ పరిసర ప్రాంతాలలోని తిరుగుబాటుదార్ల సానుభూతి పరులను ప్రభుత్వ సైన్యాలు అరెస్టు చేస్తున్నవి.

ఉత్తర సెలెబస్ దీవులలో మాత్రం తిరుగుబాటుదారుల ప్రభుత్వం కొనసాగుతూనే ఉన్నది.

బుకిట్‌టింగ్ నగరానికి దూరంగా కీకారణ్యంలో అనుచరులతోపాటు తిరుగుతున్న జపుద్దీన్ ఉత్తర సెలెబస్ రాజధాని మెనడో చేరగలిగినదీ, లేనిదీ ఇదమిద్ధంగా తెలియటం లేదు.

బుకిట్‌టింగిలో తిరుగుబాటు దార్ల ప్రభుత్వం పతనమైనప్పటికీ, కొంతకాలంపాటు ఆ ప్రాంతంలో గొరిల్లా యుద్ధం సాగవచ్చునని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

తిరుగుబాటుదార్ల ప్రధాని జపుద్దీన్ ఏమైనప్పటికీ తిరుగుబాటు దార్లకు మరొక అజ్ఞాత వ్యక్తి ఒకరు నాయకత్వం వహిస్తున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. వాషింగ్టన్‌లోని మాజీ ఇండోనేషియా సైనిక రాయబారి కల్నల్ అలెక్స్ కావిలరాంగ్ సైజ్ఞాత వ్యక్తి కావచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రజ్ఞావంతులైన పండితులకు డాక్టరేట్ బిరుదులు

నిబంధనావళి తగువిధంగా సవరించబడాలని శ్రీ బూర్గుల సూచన

హైదరాబాద్, మే 5

ప్రజ్ఞావంతులైన జిజ్ఞాసువులకు కూడా డాక్టరేట్ బిరుదులు లభించే విధంగా విశ్వ విద్యాలయ నిబంధనలు సవరించబడాలని కేరళ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారు నేడిక్కడ సూచించారు.

కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో డాక్టర్ బి రామరాజుగారు రచించిన "జానపద గేయాలు" అనే గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంలో ప్రసంగిస్తూ డాక్టర్ రామకృష్ణరావు పై విధంగా అన్నారు.

డాక్టరేట్ బిరుదప్రదానం గురించి ప్రస్తావించి, ప్రజ్ఞావంతులుకాని కొందరు డాక్టరేట్ బిరుదులతో గౌరవించబడినారని శ్రీ రామకృష్ణరావుగారు అన్నారు. తగిన ప్రజ్ఞ లేకపోయినా తనకు కూడా రెండు సందర్భాలలో డాక్టరేట్ బిరుదులు ఇవ్వబడినవనీ, బహుశా ఆ సమయంలో నాను ముఖ్యమంత్రి కావటమే అందుకు కారణమై ఉండవచ్చునని, ఆయన అన్నారు. కొన్ని నిబంధనలు ప్రతిబంధకంగా ఉండడం వల్ల ప్రజ్ఞావంతులైన పండితులకు డాక్టరేట్ బిరుదులు ఇవ్వబడలేదని ఆయన అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధిపతిగా సేవచేసిన శ్రీ కుందవల్లి లక్ష్మీగంగయం గారికి ఆయన జోహార్లు అర్పించారు. యువపండితులకూ, శాస్త్రజ్ఞులకూ సౌకర్యాలు కలుగచేసిన మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీ సూరి భగవంతంగారిని కూడా ఆయన ప్రశంసించారు.

గ్రంథ రచయిత శ్రీ రామరాజుగారి కృషిని డాక్టర్ రామకృష్ణరావుగారు కొనియాడారు తాను ఆవిభక్త హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఈ గ్రంథం తన దృష్టికితీసుకొనబడినదనీ, గ్రంథ ముద్రణకు అవసరమైన 5000 రూపాయలను ప్రభుత్వం చేత గ్రాంటుగా

(మిగతా 4వ పేజీలో)

హైదరాబాదులోని శ్రీ కృష్ణదేవరాయాంధ్ర గ్రంథాలయంలో గతవారం ఏప్రిల్ 29వ తేదీన కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు శ్రీ ప్రతాపరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించిన సందర్భంలో ప్రసంగిస్తున్న దృశ్యం. ఆ సందర్భంగా జరిగిన సమావేశానికి ప్రధానిశాఖ మంత్రి శ్రీ బి. రాజగారు అధ్యక్షత వహించారు.

ఇటీవల మరీ విజృంభించిన పాకిస్తాన్ దుష్ప్రచారం

భారతదేశం వైఖరిని గురించి లోక్‌సభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మే 5

గత కొద్దిరోజులుగా పాకిస్తాన్ సాగిస్తున్న దుష్ప్రచారం ఎంతో ఆశ్చర్యకరంగాను, పూర్వంకంటె ఎంతో విషపూరితంగాను ఉన్నదని ప్రధాని నెహ్రూ ఈ రోజున రాజ్యసభలో శ్రీ ఎ. కె. ధగేగారి ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

భారతదేశం పాకిస్తాన్ చేసిన అభద్రత ఆరోపణలను నిరాధారమైనవిగా ప్రపంచం గుర్తించగలదే కాని, పాకిస్తాన్ ఉపయోగించినటువంటి భాషను ఉపయోగించజాలదని ఆయన అన్నారు, భారత దేశం మున్నాడుకూడా అలా చేయలేదనే ఆయన ఆశిస్తున్నారట.

శ్రీ ధగే భారతదేశానికి భారతదేశంపై పాకిస్తాన్ చేసిన అసత్య ప్రచారాలనుగురించి, ఇతరత్రా తీవ్రతరమైన దుష్ప్రచారాన్ని గురించి ప్రశ్నించారు. ఈ సందర్భంలో ఆయన జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వోద్యోగులను ఇతర దేశంలోని ఉద్యోగులతో ఏకీకరించటాన్ని పురస్కరించుకొని పాకిస్తాన్ భద్రతామండలికి చేసిన ఫిర్యాదును ప్రధాని దృష్టికి తెచ్చారు శ్రీ నెహ్రూ పాకిస్తాన్ ఫిర్యాదు నకలును, దానికి భారతదేశం ఇచ్చిన సమాధానం నకలును సభముందు ఉంచారు

శ్రీ అశోక్ మెహతా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీమతి అమ్మీమీనన్ గారు ఇటీవల సమర్పించిన నివేదికట్లు భారతదేశం వైఖరి ఏమిటో ఆయనే ఆ నివేదికలోనే వ్రాశాడని అన్నారు. అనైక్యతకు సమస్య మూల

(మిగతా 4వ పేజీలో)

నాటో విదేశాంగ మంత్రుల చర్చలు ప్రారంభం

కోపెన్ హాగన్, మే 5

రష్యాతో అంగీకారయోగ్యమైన ఒప్పందం చేసుకొనటానికి ఏమాత్రమైనా అవకాశం ఉన్నట్లయితే, పశ్చిమ రాజ్యాలవారు దానిని విస్మరించరాదని చెడికడ ప్రారంభమైన "నాటో" రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశంలో "నాటో" సెక్రటరీ జనరల్ ఎమ్. పాల్-హెన్రీ స్పాక్ అన్నారు

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్, బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్‌లతో సహా 15 మంది విదేశాంగ మంత్రులు రష్యాతో శిఖరాగ్ర చర్చలు జరిపే విషయంగురించి ఇతర సమస్యల గురించి చర్చలు ప్రారంభించారు. ఈ చర్చలు మూడు రోజులపాటు జరుగగలవు

కోపెన్ హాగన్‌లో గల పార్లమెంట్ భవనంలో జరిగిన బహిరంగ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ స్పాక్ ఇలా అన్నారు: "తమ సంప్రదాయాలకు, ఆదర్శాలకు ఎల్లప్పుడు కట్టుబడిఉండే పశ్చిమ రాజ్యాలవారు సంప్రదింపులు జరపటానికి నిరాకరించటం అన్నది ఎన్నటికీ జరగదు.

"శిఖరాగ్ర సమావేశానికి సంబంధించిన సన్నాహక చర్చలు ఏ పరిస్థితుల్లో జరుగుతున్నవో గమనిస్తే, ఈ విషయంలో పశ్చిమ రాజ్యాలవారి చిత్తశుద్ధి అవగతం కాగలదు."

"నాటో" ఇంతకు ముందే తగు సన్నాహాలు జరిగి ఉండటంవలన శిఖరాగ్ర చర్చలలో పశ్చిమ రాజ్యాలవారు ఒకే మాటమీద నిలబడగలరని శ్రీ స్పాక్ అన్నారు.

జర్నలిస్టుల వేతనాలు

రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, మే 5

పత్రికా యజమానులతోను, వర్కింగ్ జర్నలిస్టులతోను ప్రభుత్వం జరుపుతున్న సంప్రదింపులు మరి 10,12 రోజులలో పూర్తికాగలవని రాజ్యసభలో ఈరోజున శ్రీ గుల్జారీలాల్ నందా అన్నారు.

శ్రీ అమోలక్ చంద్ గారడిగిన ప్రశ్నకు సమాధానమిస్తున్న మంత్రిగారు ప్రభుత్వం ముందేమి చర్యలు తీసుకోనున్నదో తాము ఇప్పుడు చెప్పలచుకోలేదన్నారు. సంప్రదింపులు పూర్తి అయ్యేవరకు ఎదురుచూస్తాను అని ఆయన అన్నారు.

ఈ సంప్రదింపులు మరి 10 లేక 12 రోజులలో పూర్తికాగలవని ఆయన అన్నారు.

సంప్రదింపులు పూర్తిఅయ్యేవరకు కొన్ని పత్రికలలో జర్నలిస్టులకు ఇవ్వబడిన హెచ్చువేతనాలను తగ్గించకుండా ఉంచడానికి యజమానులు అంగీకరించారని ఆయన అన్నారు.

ప్రశ్న: ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులచట్టాన్ని, ప్రత్యేకించి రాజ్యాంగానికి విరుద్ధంగాఉన్నదని సుప్రీంకోర్టు ప్రకటించిన 6 వ సెక్షన్‌ను సవరించాలని ఆలోచిస్తున్నదా?

శ్రీ నందా: ఈవిషయం ఆలోచించవలసిందేకాని సంప్రదింపులు పూర్తి అయ్యేవరకు చూస్తాము.

ప్రశ్న: వర్కింగ్ జర్నలిస్టులకు వేతనాలు నిర్ణయించడానికి మరొక వేతనాలబోర్డును నియమించడానికి లేక మరేదైనా యంత్రాంగాన్ని ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం నిర్ణయించినదా?

శ్రీ నందా: ఆ ప్రశ్నకు నేను ఇప్పుడు సమాధానమివ్వను.

జిల్లాకొక పోలీసు కంట్రోల్ రూము

ఆరంభంలో నాలుగుకేంద్రాలలోమాత్రం స్థాపించడానికి ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మే 5

హైదరాబాద్ పట్టణంలో ప్రస్తుతం పనిచేస్తున్నటువంటి పోలీసు కంట్రోలు రూమును జిల్లాకొకటి స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ నిర్ణయించినది.

ఒక్కొక్క రూముకు అనుబంధంగా వైర్‌లెస్ పరికరాలతో కూడుకున్నఒక సంచారక దళం ఉంటుంది. అత్యవసర వేళలలో ఈ సంచారక దళం వెంటనే వచ్చి పరిస్థితులను అదుపులో పెట్టడానికి ప్రయత్నిస్తుంది.

మొదట్లో ఈ కంట్రోలురూములను విశాఖపట్టణం, విజయవాడ, గుంటూరు, వరంగల్ పట్టణాలలో స్థాపిస్తారు.

2,293 కొత్తబావుల త్రవ్వకానికి ధనం మంజూరు

హైదరాబాదు, మే 5

జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో2,293 కొత్తబావులనుతవ్వటానికిగాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 17,20,000 రూపాలనుమంజూరుచేసినది

ఉపాధ్యాయుల జీవన వ్యయం

వివరాల సేకరణకు ఉపసంఘం నియామకం

హైదరాబాద్, మే 5

ఒక ఉపాధ్యాయుని కుటుంబం జీవనవ్యయానికి, తలసరి వ్యయానికి సంబంధించిన లెక్కల వివరాలను సేకరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘ కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని నియమించినది. ఈ ఉపసంఘం పైవిషయాలపై సమగ్రమైన నివేదికను తయారు చేస్తుంది. ఆ నివేదికను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘాల సంయుక్త సమితి పరిశీ

(మిగతా 4వ పేజీలో)

జూన్ 22వ తేదీన పోలింగ్

ఎగువ సభ ఎన్నికలకు కార్యక్రమం సిద్ధం

హైదరాబాద్, మే 5

ఆంధ్ర ప్రదేశ్ ఎగువ సభ ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమానికి ఎన్నికల కమిషన్ తుది స్వరూపం ఇచ్చివట్టు అధికారికంగా నేడు ఇక్కడ వెల్లడించబడినది.

తమతమ ప్రాంతాలనుంచిఅభ్యర్థులను ఎన్నుకొనవలసినదిగా పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల నియోజక వర్గాల వారికి రాష్ట్ర గవర్నర్ రేపు ఒక నోటిఫికేషన్ జారీచేస్తారు నామినేషన్ల సమర్పణకు ఆఖరు తేది మే 16. పరిశీలన మే 19. ఉపసంహరణకు ఆఖరు తేది మే 22, పోలింగ్ జూన్ 22.

ఎగువ సభకు ఎన్నుకొన వలసిన మొత్తం సభ్యుల సంఖ్య 90. వారిలో 8 మంది పట్టభద్రుల నియోజకవర్గం నుంచి, మరో 8 మంది ఉపాధ్యాయుల నియోజకవర్గం నుంచి ఎన్నుకొన బడతారు. స్థానికసంస్థల నియోజకవర్గాలనుంచి ఎన్నుకొనబడే వారి సంఖ్య 81.మరో 81మంది రాష్ట్ర శాసనసభచే ఎన్నుకొన బడతారు దీనికి గాను రాష్ట్ర అసెంబ్లీ జూన్ ఆఖరి వారంలో సమావేశం కాగలదు. మిగిలిన 12 మంది గవర్నర్‌చే నామినేట్ చేయబడతారు.

స్థానిక సంస్థల నియోజక వర్గాలకు సంబంధించిన ఓటర్ల సంఖ్య వివరాలు ఇంకా పూర్తిగా తెలియవు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాలకు సంబంధించిన ఓటర్ల జాబితాలు సవరించబడి ఓటర్ల స్థానాల సంఖ్యకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నవి:

పట్టభద్రులు: సర్కారు జిల్లాలు 9361 (8 స్థానాలు); రాయలసీమ. 9608 (రెండు స్థానాలు). తెలంగాణా-5807 (8 స్థానాలు)

ఉపాధ్యాయులు: సర్కార్లు-7463 (4 స్థానాలు), రాయలసీమ-9608 (2 స్థానాలు), తెలంగాణా-5807 (8 స్థానాలు).

ప్రతి తాలూకాలోను సబ్-తాలూకా కేంద్రంలోను మామూలుగా ఒక పోలింగ్ కేంద్రం ఉంటుంది ఓటర్ల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్న చోట్లలో అయితే రెండు పోలింగ్ కేంద్రాలు నెలకొల్పబడవచ్చు. ఓటర్లు బాగా తక్కువగా ఉన్న ప్రాంతాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగగలదు.

(మిగతా 4వ పేజీలో)

నెహ్రూ సృహతప్పిన సంఘటన

పార్లమెంట్ భవనంలో

న్యూఢిల్లీ, మే 5

ప్రధాని శ్రీ నెహ్రూ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాగార్లు ఒకరి కొకరు మాట్లాడుకొంటూ ఎదురువడి ఢీకొన్న ఫలితంగా ఇరువురికీ నుదుటిపై స్వల్ప గాయాలు తగిలినవి. దెబ్బకు తట్టుకొనలేక శ్రీ నెహ్రూ సృహతప్పి పడిపోగా వెంటనే ఆయన గదికి చేర్చబడినారు. పార్లమెంట్ వైద్యులు ఆయనకు వెంటనే చికిత్స చేశారు. శ్రీ నెహ్రూ కొద్ది నిమిషాలలోనే కోలుకొన్నారు.

శ్రీ నెహ్రూ లాబీల నుండి తన గదికి వెడుతున్నారట. అదే మార్గంలో ఎదురుగా వస్తున్న శ్రీ సిన్హా కూడా శ్రీ నెహ్రూను చూడలేదట. హఠాత్తుగా ఒకరికొకరు ఢీకొనగా ఇరువురికీ నుదుటిపై గాయాలు తగిలినవి. లాబీలలో కూర్చున్న పెక్కు మంది సభ్యులు వెంటనే పరుగెత్తి వారికి సహాయ పడినారు.

విశంబినామ సంవత్సరం
మంగళవారం, మే 6, 1958
వైశాఖ బహుళ తదియ
తదియ వు॥ 12 84
జ్యేష్ఠ సా॥ 4-4
సూర్యుడు రా॥ 11-50- మొ॥ 1-30 వ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదకవర్గం 4808
మేనేజ్‌మెంట్ 4960

మంగళవారం, మే 6, 1958

నెహ్రూ నిర్ణయం-1

సుఖాంతమైనది ఏదైనా మన మంచికే అని ఒక సామెత. శ్రీ నెహ్రూ పదవీ విరమణకు సంబంధించిన వ్యవహారానికి ఈ సామెత పూర్తిగా వర్తిస్తుంది.

శ్రీ నెహ్రూ తమ ఉద్దేశాన్ని ప్రకటించినప్పుడు దేశమంతటా ఆ విషయంపై తీవ్రంగా తర్జన భర్జనలు జరిగినవి. నిజంగా ఆయన పదవిని విరమిస్తారేమో నని కాంగ్రెస్ వాదులేగాక, ప్రజలు యావన్మందీ కూడా ఎంతో ఆందోళన చెందారు. చివరకు ఏమౌతుందోనని రేడియోల చుట్టూ ఐదు రోజులపాటు జనం గుంపులు గుంపులుగా చెవులొగ్గి కూర్చున్నారు. ఎట్టకేలకు పార్టీ సభ్యుల అభ్యర్థనను పాటించి ప్రజాస్వామ్యవాది అయిన శ్రీ నెహ్రూ తమ పదవీ విరమణ నిర్ణయాన్ని మార్చుకొన్నట్లు ప్రకటించారు. గుండెలపై ఏదో ఒక పెద్ద బరువు తొలగినట్టుగా ప్రజలు ఈ ప్రకటనను ఎంతో హర్షించారు.

అయితే, ఇది కేవలం "టి కప్పులో తుఫాను" అని భావించటానికి వీలులేదు. నిజానికి, ఈ వ్యవహారం ఇంతటితో ముగియలేదు. శ్రీ నెహ్రూలో పదవిని విరమించి కొంతకాలంపాటు సామాన్య పౌరునిగా వ్యవహరించాలన్న కోరిక మొలకెత్తటానికీ, అది ఇటీవల బలపత్తరం కావటానికీ కారణభూతమైన పరిస్థితులను చక్కదిద్దటానికి ప్రజా సేవారంగంలో కృషి చేస్తున్నవారు యావన్మందీ చిత్తశుద్ధితో పూనుకొంటేనే గాని ఈ విషయం సుఖాంతమైనట్టు భావించటానికి వీలులేదు.

మొన్నటి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీ నెహ్రూ చేసిన ప్రసంగాన్ని బట్టి చూస్తే, వస్త్రభారం, అలసట, యౌవనాపటిమ్ తీరించటం — వీటిలో ఏదీ అయిన పదవీ విరమణేచ్ఛకు కారణం కాదని స్పష్టమౌతున్నది. పది సంవత్సరాల నుంచి క్షణం విశ్రాంతి లేకుండా గురుతర అధికార బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉండటంవల్ల శ్రీ నెహ్రూకొంత అలసటకు లోనైతే లోనై ఉండవచ్చును. అయితే ఈ అలసట పనిభారం వల్ల కలుగలేదు. ఎంతటి కార్యభారానికైనా తట్టుకోగల శరీర దారుఢ్యం, మేధాశక్తి శ్రీ నెహ్రూకు ఉన్నంతగా యువకులకు కూడా ఉండడనటంలో అతిశయోక్తి లేదు. నిజానికి ఆయన 70 ఏళ్ల యువకుడు. ఈ అలసటకు కారణం ఏమిటంటే ఆయన మనస్సులో ఏదో ఒక తుఫాను, ఒక తీవ్ర ఆవేదన చెలరేగినది. ప్రజాసేవా రంగంలో నైతిక ప్రమాణాలు నానాటికీ తీసిచి పోవటం శ్రీ నెహ్రూను చాలా కలవరపరచినది. ఆదర్శాలను, సిద్ధాంతాలను, ఉన్నత లక్ష్యాలను కాలదన్ని ప్రజాసేవా దురంధరులమని చెప్పుకునే రాజకీయ వాదులు అధికార వ్యామోహంతో పదవులకై పాకులాడుతూ, చేయరాని పనులు చేస్తున్నందుకు శ్రీ నెహ్రూ హృదయం ఎంతో క్షోభించినది. ప్రపంచానికి ఆధ్యాత్మికభిక్ష పెట్టిన భారత దేశంలో ప్రజలకు మార్గదర్శకులుగా ఉండవలసిన ప్రజా నాయకులు, వారి అనుచరులు పదవుల కీచులాటలతో వాతావరణాన్ని కలుషితం చేయటం భరింప శక్యం గాని విషయంగా శ్రీ నెహ్రూకు తోచింది. ఈ పరిస్థితికి కారణాలేమిటో అన్వేషించి, వాటికి పరిష్కార మార్గాలు ఆలోచించాలన్నదే ప్రధాని పదవిని కొంత కాలం పాటు విరమించాలని కోరటంలో శ్రీ నెహ్రూ ఉద్దేశం.

శక్తి సంపన్నుడు శ్రీ నెహ్రూ

అమెరికన్ పత్రిక ప్రశంస

బాల్టిమోర్, మే 4

భారత ప్రధాన మంత్రి నెహ్రూ కనీసం కొంతకాలం పాటయినా తన బాధ్యతల నుంచి విశ్రాంతి తీసుకోటానికి అనుమతించ వలసిందిగా కోరినట్లు వచ్చిన వార్తను పురస్కరించుకొని బాల్టిమోర్ సన్ పత్రిక ఆయనను పరిశంసిస్తూ వ్రాసింది.

"నెహ్రూ అటవిడుపు" అన్న శీర్షికను వ్రాసిన సంపాదకీయంలో ఆ పత్రిక నేడు ఇట్లా అన్నది: "18 సంవత్సరాలవాడు జైలునుంచి విడుదలయింది మొదలు ఇంతకాలం శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ చేసినంత విసుగు విరామం లేకుండా పని చేసిన వారు లేరు. గాంధీజీ మరణానంతరం ఈ పది సంవత్సరాలుగా దేశం బరువు భారాలన్నిటిని బాదాపు ఆయన ఒక్కరే మోస్తున్నారు. కొంతవరకు ఇదొక చారిత్రాత్మక కరణీయం. జాతీయ విషమ పరిస్థితులప్పుడేమి దానినుంచి కోలుకొంటున్నప్పుడేమి గొప్ప జాతికి ఇటువంటి ఏకనాయకత్వం అవసరం. ఆ జాతికి ఒకచిహ్నం వంటిది. ఆ నాయకత్వం నెహ్రూ విషయంలోపలే ఉన్నతమైన మేధా సంపత్తి, శక్తిసంపన్నతతో కూడినదైతే ఆ దేశం అదృష్టవంతమైనదన్నమాట"

"భారత దేశపు" ప్రతి విషయం పట్ల అత్యంత శక్తి ఉన్నందున "ఆయన మరీ ఎక్కువగా పని చేసిఉండవచ్చునని వక్కాణిస్తూ" ప్రధాని పదవి దైనందిన బాధ్యతలనుంచి తప్పించవలసిందన్న ఆయన కోరికను ఆ పత్రిక పేర్కొన్నది.

"ఆయన మనసులో ఏమున్నదని తరిచి చూడకుండా ఒకసంగతి చెప్పవచ్చును. భారతీయ ఆదర్శ జీవనంలో యౌవ్వన, వాంఛలదశ, పరిపూర్ణ వార్ధక్య క్రియాదశ, ఆతరువాతమనసు చింతనదశ అంటూఉన్నవి. శ్రీ నెహ్రూ ప్రపంచాన్ని త్యజించటానికి వటంలేదు అయితే 68 సంవత్సరాలు వచ్చిన తర్వాత కొంచెం ప్రక్కకు తప్పుకొంటే బాగుండు ననుకోవచ్చును ఆయన గత చరిత్రనుబట్టి. ఆయనలో శారీరకమైన ఉత్సాహశక్తి ఇప్పటికీ అద్భుతమైనదిగా ఉండటాన్నిబట్టి కొంతకాలం విశ్రాంతిగైకొని చింతనంచేసిన మీదట తిరిగి రంగస్థలం మధ్యలోకి నిండు ఉత్సాహంతోవస్తారు" అని ఆ సంపాదకీయం పేర్కొన్నది.

సేవ యోగ వ్యాయామ శిక్షణ శిబిరం

విజయవాడ, మే 5

1958 సంవత్సరం మే నెలలో జరుగవలసిన ఈ వేసవి శిక్షణ శిబిరమును నిర్వహించుటకు విజయవాడ ప్రకృతి వైద్యాలయము వారు అంగీకరించినారు.

శిబిరము మే 10 నుండి 22వ తేదీన వరకు జరుగును. శిబిరములో సూర్యనమస్కారం, యోగాసన, ప్రాణాయామ, దేశీయ వ్యాయామములలో శిక్షణ ఇవ్వబడును.

పూర్తి వివరములకు ఈ క్రింది చిరునామాకు వ్రాయవలెను. రెజిస్ట్రారు యోగవ్యాయామ శిక్షణ శిబిరము, C/o ప్రకృతి వైద్యాలయం, విజయవాడ.

సహకార చక్కెర ఫ్యాక్టరీలకు లైసెన్సుల నిరాకరణ

విదేశ మారక ద్రవ్యం కొరతే కారణమని లోక్‌సభలో శ్రీ జైన్ వివరణ

న్యూఢిల్లీ, మే 5

విదేశ మారక ద్రవ్యం కొరత కారణంగా 11 సహకార సంఘాలకు, ఒక ప్రైవేటుకంపెనీకి చక్కెర ఫ్యాక్టరీలు స్థాపించడానికి అనుమతి నిరాకరించబడిందని లోక్‌సభలో ఈ రోజున వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌గారు శ్రీయుతులు సంగన్న, ఎస్. మహంతి గారలకు తెలియ చేశారు.

ఇంత వరకు ఎన్ని సహకార సంఘాలు చక్కెర ఫ్యాక్టరీలు స్థాపించడానికి అనుమతిని కోరాయి, వాటిలో నుంచి ఎన్నిటికి లైసెన్సులు ఇవ్వబడ్డాయి, ఎ దరు ప్రైవేటు వ్యక్తులకు లైసెన్సులు ఇవ్వబడ్డాయి తెలుపవలసిందని శ్రీ మహంతి కోరగా నోటీసు ఇచ్చినట్టయితే ఆ విషయాన్ని తెలియ జేస్తానని శ్రీ జైన్ అన్నారు. అలా అన్నప్పటికీ ద్వితీయ ప్రణాళికాకాలంలో ఇంత వరకు చక్కెర ఫ్యాక్టరీల స్థాపనకు జారీ చేయబడిన లైసెన్సులు 55 లో నుంచి కనీసం 37 లైసెన్సులు సహకార సంఘాలకు ఇవ్వబడినాయని ఆయన అన్నారు. సుమారు 1000 నుంచి 1200 టన్నుల ఉత్పత్తి శక్తిగల ఫ్యాక్టరీ (భారత దేశంలో ఉన్న అధిక ఫ్యాక్టరీలు ఇలాటివే) స్థాపనకు 60 నుంచి 70 లక్షల విదేశ మారక ద్రవ్యం అవసరమవుతుందని శ్రీ పాణిగ్రహి అగిడిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జైన్ తెలిపారు

గాంధీ స్మారకనిధి: గ్రామ సేవా కేంద్రాల స్థాపన

హైదరాబాద్, మే 5

ఇటీవల ఢిల్లీలో జరిగిన గాంధీ స్మారకనిధి కార్యకర్తల సంఘం ఒక్కొక్క గ్రామ సేవకుడు ఏదో ఒక స్థలములోనుండి పనిచేయుటవల్ల అంత ప్రయోజనముండదనియు, ఇద్దరు ముగ్గురు గ్రామసేవకులతో - గ్రామ సేవా కేంద్రములను వివిధ జిల్లాలలో స్థాపించి నడిపించుటవల్ల స్మారక నిధి ఉద్దేశములు ఎక్కువ లాభదాయకముగా అమలు జరుగుటకు వీలుండగలదని నిశ్చయించారు. ఈ నిర్ణయాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశములో ఈ సంవత్సరమున పదిచోట్ల గ్రామసేవా కేంద్రములు స్థాపించబడనున్నవి ప్రస్తుతం మన రాష్ట్రంలో 17 మంది గ్రామసేవకులు పనిచేస్తున్నారు. అట్టి గ్రామసేవా కేంద్రములు పెట్టుటకొరకు వ్యవసాయమునకు పనికివచ్చు పది ఎకరాల భూమి, ధనరూపమునను, వస్తురూపమునను ఇతరవిధముల ప్రజల సహకారము ఆశించబడుచున్నది.

గ్రామసేవా కేంద్రములలో గ్రామ పునర్నిర్మాణానికి అవసరమైన గ్రామ పరిశ్రమలు మున్నగునవి కొనసాగింపబడగలవు: ప్రజలలో ఆత్మవిశ్వాసమును పెంపొందించుటకును, సమగ్ర దేశాభివృద్ధికి కేంద్రములు పాటు పడగలవు.

వివిధ జిల్లాలలోని నాయకులు, ప్రజాసేవకులు-గ్రామ పునర్నిర్మాణము (గాంధీ పర్వము)లో నమ్మకమున్న పెద్దలు-తగిన సహకార మొనొంగి గ్రామ సేవా కేంద్రముల స్థాపనలో తోడ్పడాలని గాంధీ స్మారక నిధి సంచాలకులు శ్రీ ఎస్. రామానందతీర్థగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

బర్మా అధికార పార్టీ రెండుగా విభజించడానికి నిర్ణయం

రంగూన్, మే 4

బర్మాప్రభుత్వపక్ష పార్టీఅయినఆంటి ఫాసిస్టుపీపుల్స్ ఫ్రీడమ్‌లీగ్‌ను రెండు గ్రూపులుగా విభజించడానికి నిర్ణయించబడినట్టు నేడిక్కడ అధికారిత్యా వెల్లడించబడినది.

ఈ రెండు గ్రూపులలో ఒకదానికి ప్రధానియును మరొక దానికి ఉపప్రధాని నాయకత్వం వహిస్తారట. ఈ రెండుగ్రూపులను శాంతియుతంగావిడదియటానికి ఒకకమిటీ ఏర్పాటు చేయబడింది.

వచ్చే పార్లమెంటరీ సమావేశంలో ఈ రెండుగ్రూపులు తమబలాన్ని పరీక్షించుకుంటాయి అప్పుడు గెలుపొందినపక్షం అధికారపక్షంగా ఉంటుంది. ఓడిపోయిన పక్షం ప్రతిపక్షాల్లోకి వెళ్ళిపోతుంది.

ప్రస్తుత పరిస్థితులలో పార్లమెంటులోయును పక్షానికేఅధిక బలమున్నది. ఆపక్షమే గెలుస్తుందని భావించబడుతున్నది.

ఈ పరీక్షకోసమని ఆగస్టులో జరగవలసిన బడ్జెటు సమావేశం ఇప్పుడు ముందుగా ఏర్పాటు చేయబడుతున్నది.

లండన్‌లో బస్సు డ్రైవర్ల సమ్మె

ప్రయాణీకులకు యిబ్బంది

లండన్, మే 5

జీతాలు హెచ్చింపాలని కోరుతూ 60 వేల మంది బస్సు డ్రైవర్లు సమ్మె ప్రారంభించడం వల్ల ప్రపంచం లోని రోడ్డు రవాణా సర్వీసు లన్నిటికంటె గొప్పదైన లండన్ బస్సు సర్వీసు నేటి ఉదయం స్తంభించి పోయింది.

అధికార రీత్యా సమ్మె ఆదివారం అర్ధరాత్రి సమయానే ప్రారంభమైంది కాని కొంతమంది కండక్టర్లు, డ్రైవర్లు ఆదివారం రాత్రి ప్రయాణాలను ఒక గంటముందుగానే ముగించారు కొంత మంది వేకువజాము వరకు బస్సులను నడిపి వాటిని గారేజీలలో ఉంచారు కాలపరిమితి లేకుండా అవి అక్కడ పడిఉంటవి.

ఆసుపత్రులు, ప్రధాన సర్వీసులు, వార్తాపత్రికలు, హోటళ్లు, సినిమాలు మున్నగువాటిలో పనిచేసే రాత్రి పొద్దుపోయి ఇండ్లకు పోయేవారు ఇబ్బందుల పాలైనారు.

కొంత మంది బస్సులలో ఇళ్ళకు చేరారు, కొంతమంది తోవను వెళ్ళి మోటార్లలోని వారిని అర్థించి. వాటిలో ఎక్కి ఇళ్ళు చేరారు. కొంత మంది నడిచి ఇళ్ళు చేరారు. ఉదయం పనులలోనికి వెళ్ళ లక్షలాది ప్రజలు ఇంతకంటే అనేక వేల మైదుగులు ఇబ్బందిపాలవుతారని నిస్సంశయంగా చెప్పవచ్చు.

ఇప్పుడు 4,70,000 మంది రోజు పని సమయంలో చేరవేస్తున్న లండన్ భూగర్భ రైళ్ళు ఇంకా 2 లక్షల మందిని చేరవేయవలసి ఉంటుంది. ఇంకా ఎక్కువ రైళ్ళు వేయడం సాధ్యం కాదు. సమ్మెను భగ్నం చేయడానికి కామేమీ చేయమని రైల్వే పనివారు బస్సు పనివారికి వాగ్దానం చేశారు.

ఈ సమ్మె 3 వేల చదరపు మైళ్ళ మేరలో, లండన్ మధ్య భాగంలో ఉన్న ఛేరింగ్ క్రాస్ నుంచి దాదాపు 30 మైళ్ల దూరం వరకు వ్యాపించి ఉన్నది. ఈ ప్రాంతంలో కోటిమంది ప్రజలు నివసిస్తున్నారు. వీరిలో చాలామంది బస్సుల మీద నే ప్రయాణం చేస్తూ ఉంటారు. లండన్‌లో 8,400 బస్సులు 805 రూట్లలో 3 వేల మైళ్లరోడ్డు మీద నడుస్తవి.

బస్సు సర్వీసు ఆగిపోవడం వల్ల ప్రభుత్వం వారు నడుపుతున్న రోడ్డు రవాణా సంస్థకు వారానికి దాదాపు 4,50,000 పౌనులు నష్టమవుతుందని అంచనా వేయబడింది. 13 లక్షల మంది సభ్యులతో కూడిన ట్రాన్స్‌పోర్టు జనరల్ వర్కర్సు యూనియను ఆదేశానుసారం ఈ సమ్మె జరుగుతున్నది.

యెమన్‌పై బ్రిటన్ దాడులు

కల్నల్ నాసర్ విమర్శ

లండన్, మే 4

యెమన్ సరిహద్దులపై బ్రిటన్ దాడులు జరుపుతున్నదని ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కల్నల్ నాసర్ ఈ రోజున విమర్శించారు.

తాష్‌కంద్‌లో ఒక కార్మికసభలో ప్రసంగిస్తూ కల్నల్ నాసర్ ఒకవంక ఈజిప్టు సమాన ప్రతిపత్తితో రష్యా నుంచిఆర్థికసహాయాన్ని తీసుకొంటున్న సమయంలోనే మరొకవంక బ్రిటన్ ఏడెన్‌పై దురాక్రమణ జరుపుతున్నదని అన్నట్టు మాస్కో రేడియో ప్రకటించినది.

గత కొన్నిరోజులుగా వచ్చిన వార్తలనుబట్టి ఏడెన్ కాలనీలో బ్రిటన్ అరబ్ ప్రజలను అరెస్టు చేస్తున్నదని, యెమన్ సరిహద్దుపైన దాడులు జరుపుతున్నదని తెలుస్తున్నది. అభివృద్ధిని, పారిశ్రామికీకరణను సాధించడానికి మనం పరస్పర సహకారాన్ని అందజేసుకొంటున్న సమయంలోనే ... సామ్రాజ్యవాద రాజ్యాలు అంతగా బలంలేని అరబ్ దేశాలపై దాడులు జరుపుతున్నాయి' అని నాసర్ అన్నారు.

"రపాకీ ప్రణాళిక అణు యుద్ధాన్ని ఆపజాలదు"

పోలెండ్‌కు అమెరికా పంపిన లేఖలో వివరణ

వాషింగ్టన్, మే 4

మధ్య ఐరోపాలో అణురహిత మండలం ఏర్పాటుచేయాలనే రపాకీ ప్రణాళికను అమెరికా తోసివేసినది రపాకీప్రణాళిక అణుయుద్ధాన్ని ఆపగలిగేటంత సామర్థ్యం కలిగిలేదని అమెరికా అభిప్రాయం.

వార్సాలోని అమెరికన్ రాయబారి శ్రీ జాకబ్ డి. బీమ్‌పోలిష్ ఉపవిదేశాంగమంత్రి శ్రీ జోసెఫ్ విసినిజ్‌కు పంపిన అందజేసిన ఒకలేఖలో అమెరికా నిర్ణయం తెలుపబడినదట.

ప్రపంచంలో సుస్థిర శాంతిని స్థాపించాలనే ఉద్దేశంతోనే పోలెండు ప్రభుత్వం ఈ ప్రతిపాదన చేసిందని భావించి అమెరికా దానిని తీవ్రంగా పరిశీలించినదని, ఈ పరిశీలన అనంతరం ఆ ప్రణాళిక చాలా సంకుచితంగాఉన్నదని, అణుయుద్ధాన్ని ఆపగల్గుతుందని విశ్వసించి నిర్ణయించినట్టు కూర్చోవడానికి వీలుగాలేదని నిర్ణయించినట్టు అమెరికా ఆలేఖలో తెలిపినది.

రపాకీ ప్రణాళికకు ఈ పేరు దారచయిత అయిన పోలిష్ విదేశాంగ మంత్రి ఆడమ్ రపాకీని బట్టి వచ్చినది.

పోలెండ్, చెకోస్లవేకియా, తూర్పు, పశ్చిమ జర్మనీలతో అణ్వస్త్రరహిత మండలం స్థాపించాలని ఈ ప్రణాళిక సూచిస్తున్నది. ఈ ప్రాంతంలో అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయటం కాని, ప్రోగుచేటం కాని జరపరాదు ఈ ప్రాంతానికి వ్యతిరేకంగా అణ్వస్త్రాలను ఉపయోగించడం నిషేధించబడినది.

ఈ ప్రణాళిక మొదట ఐక్యరాజ్య సమితిలో గత అక్టోబర్ నెలలో ప్రవేశపెట్టబడినది. అదే ప్రతిపాదనను ఫిబ్రవరి 14వ తేదీన పోలెండ్ అమెరికాకు పంపినది. దానికే అమెరికా నిన్న సమాధానం అంద జేసినది.

అణ్వస్త్ర ప్రయోగాలను పరిమితం చేయాలి

అమెరికా శాస్త్రజ్ఞుల విజ్ఞప్తి

వాషింగ్టన్, మే 4

అణ్వస్త్ర ప్రయోగాలను పరిమితం చేయడానికి ప్రయత్నించాలని అమెరికన్ శాస్త్ర వేత్తల సమాఖ్య నేడు అమెరికా ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేసినది.

అమెరికాలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న సుమారు 2000 మంది శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ సమాఖ్య ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నది:

"అణ్వస్త్ర పరీక్షల విరమణను నిషేధించటంలో ఎంత ఆలస్యం జరిగితే అణ్వస్త్రాలు బాధ్యతా రహితంగా ప్రవర్తించే దేశాల చేతుల్లో పడే ప్రమాదం అంత పెరిగి పోగలదు. అలాటి ఏదేశమైన పూర్తి ప్రపంచాన్ని అణుయుద్ధంలోకి ఈడ్చటం సంభవం.

ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో తనిఖీయంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచిస్తూ నిరాయుధీకరణపై సెనేట్ ఉప సంఘం ముందు ఇటీవల ప్రవేశపెట్టబడిన సాక్ష్యాన్ని బట్టిచూస్తే 'మానిటరింగ్' స్టేషన్ల ద్వారా ఎక్కడ అణ్వస్త్ర పరీక్షలు జరిగినా తెలుసుకోనడం సంభవమనే విషయం వెల్లడైనదని సమాఖ్య ప్రకటించినది.

నల్లమల కొండలలో చెంచుల సముద్ధరణ

ఆటవిక భూమిని చదును చేసే కార్యక్రమం

కర్నూలు, మే 5

నల్లమల కొండలలో చెంచుల సముద్ధరణకు కార్యక్రమాలు ప్రారంభమైనవి. మూడు బుల్‌డోజర్లు 200 ఎకరాల ఆటవిక భూమిని చదును చేస్తున్నవి. ఈ భూమిలో 40 చెంచు కుటుంబాలకు ఆవాసాలు ఉంటవి. వ్యవసాయానికి భూములు ఇస్తారు

ఈ భూమి దట్టమైన నల్లమల కొండలలో ఉన్నది నంగలుటి గ్రామంలో కొండల మధ్య వర్షంపై ఆధారపడే ఒక చెరువు ఉన్నది ఈ భూముల సాగుకు దాదాపు సంవత్సరం పొడుగునా ఈ చెరువు ఉపయోగ పడుతుంది లాండ్ కాలనైజేషన్ పథకం క్రింద 40 కుటుంబాలకు 40 ఇళ్లకు నివేశన స్థలాలలు యేర్పాటు చేస్తారు ఇంత వరకు ఇందుకు 78 వేల రూపాయలు మంజూరు చేయబడింది. 50 ఎకరాల అడవి కొట్టి, భూమిని చదును చేయడమైనది.

సైప్రస్‌లో టర్కీ పౌరులు

స్వతంత్ర మునిసిపాలిటీలు స్థాపించుకొన నిర్ణయం

నికోసియా, మే 5

సైప్రస్‌లోని అన్ని ముఖ్యపట్టణాలలోను వీలైనంత త్వరలో స్వతంత్ర టర్కిష్ కౌన్సిళ్ళు ఏర్పాటు చేయడానికిగాను తాము ఎన్నికలు జరప నిర్ణయించుకొన్నట్టు 55 మంది సైప్రస్ మాజీ మునిసిపల్ సభ్యులు నిన్న రాష్ట్రపతి గవర్నర్ సర్ హ్యూఫుట్‌గారికి ఒక కేబుల్ ద్వారా తెలియజేశారు.

ఈ కేబుల్ లోవారు వారం రోజులలోగా ఎన్నికలు ఏర్పాటు చేయవలసిందిగకూడా గవర్నర్‌ను కోరారు.

గవర్నర్ అలా చేయనిపక్షంలో తామే ఎన్నికలను నిర్వహించుకోగలమని, ఆ తర్వాత గ్రీక్ మునిసిపాలిటీకి దేనికీ ఒక దమ్మిడీకూడా చెల్లించమని వారు హెచ్చరిక చేశారు.

మునిసిపాలిటీలలో గ్రీకులు అధిక సంఖ్యలో ఉండటం మూలాన తమ ప్రయోజనాలు దెబ్బతిన్నాయని వారు ఆరోపించారు.

ఎక్కడో తప్ప సైప్రస్ లోని టర్కిష్ మునిసిపల్ కౌన్సిలర్లందరూ 3 మాసాలక్రితం గ్రీకు మేయర్‌లు టర్కిష్ సభ్యులట్ల నిర్లక్ష్యవైఖరికి అవలంబిస్తున్నారని రాజీనామా లిచ్చారు.

రష్యాతో సంప్రదింపులకు పశ్చిమ రాజ్యాల సంసిద్ధత

నాటో కూటమి సభలో డేనిష్ ప్రధాని వివరణ

కోపెన్‌హాగన్, మే 5

రష్యాతో సంప్రదింపులు జరపడానికి పశ్చిమ రాజ్యాలవారు సిద్ధంగా ఉన్నారనటంలో సందేహం లేదని డేనిష్ ప్రధాని, జేకాంగ మంత్రి అయిన శ్రీ హాన్స్ క్రిస్టియన్ హాన్సెన్ ఈరోజున అన్నారు.

మూడు రోజులపాటు జరగనున్న నాటో సమావేశంలో 15 దేశాల విదేశాంగమంత్రులను అభ్యోదిస్తున్నా శ్రీ హాన్సెన్ ఇంకా ఇలా అన్నారు: ఉద్రిక్తతను తగ్గించడానికిగల అన్ని అవకాశాలను పరీక్షించి చూడని పక్షంలో మనదేశాల ప్రజలపట్ల మనబాధ్యతలను మనం సంపూర్ణంగా నిర్వహించినవారం కాజాలము; ఇప్పుడు మన ముందున్న పని చెప్పనలవికానంత పెద్దది. కాని అంతమాత్రాన మనం పూర్తిగానిరాశావాదులం కానక్కరలేదు. నాటో కూటమి కనీసం పశ్చిమ దేశాల మధ్య నైనా ఐక్యతను సాధించగల్గింది. ఇది కూడా ఒక ముందడుగే దీని ప్రాముఖ్యాన్ని మనం తక్కువ చూపు చూడరాదు".

జాతీయ కుస్తీ ఛాంపియన్‌షిప్ పోటీలు

దేశాయిపై కైలాస్‌సింగ్ గెలుపు

హైదరాబాద్, మే 4

గోసామహాల్ స్టేడియమ్‌లో నేటి సాయంకాలం ప్రారంభమైన జాతీయ కుస్తీ ఛాంపియన్‌షిప్ పోటీలలో (దేశీయ పద్ధతిలో కుస్తీ) ఢిల్లీ పహిల్వాన్ శ్రీ కైలాస్‌సింగ్ కొల్హాపూరు పహిల్వాన్ శ్రీ దేశాయిని మూడో నిమిషంలో ఓడించాడు. హైదరాబాద్ పహిల్వాన్ శ్రీ మనూ బొంబాయి పహిల్వాన్ శ్రీ భవానీను ఓడించాడు.

ఈ కుస్తీ ఛాంపియన్‌షిప్ పోటీలను కేరళ గవర్నరు డా॥ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రారంభించారు.

టూర్నామెంటు కమిటీ అధ్యక్షుడు శ్రీ కే. బ్రహ్మానందరెడ్డిగారు (రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి) కేరళ గవర్నరుకు, పహిల్వాన్లకు స్వాగతం చెప్పారు.

ఈ పోటీలలో భారతదేశమంతటనుంచి వచ్చిన పహిల్వాన్లు పాల్గొంటున్నారు.

నేటి పోటీల ఫలితాలు ఈ క్రింది విధంగా ఉన్నవి.

బొంబాయి పహిల్వాన్ శ్యామ్ దేశ్‌ముఖ్ (116 ఎల్.బి. పౌన్లు) నాగ్‌పూర్ పహిల్వాన్ గులాబ్‌సింగ్‌ను (116 పౌన్లు) ఎనిమిదో నిమిషంలో ఓడించాడు. కొల్హాపూర్ పహిల్వాన్ ఘోర్‌పాడే (125 పౌన్లు) నాగపూర్ పహిల్వాన్ ఘెయిండ్‌లాల్ (125 పౌన్లు)లు ఓడించాడు హైదరాబాద్ పహిల్వాన్ (140 పౌన్లు) మనూ బొంబాయి పహిల్వాన్ భవానీను (140 పౌన్లు) ఓడించాడు. ఢిల్లీ పహిల్వాన్ కైలాస్‌సింగ్ (140 పౌన్లు) నాగపూరు పహిల్వాన్ దేశాయిని (150 పౌన్లు) మూడో నిమిషంలో ఓడించాడు.

శ్రీ మెహ్రీఛావన్ (ఢిల్లీ) రిఫరీగా ఉన్నారు.

ఉత్తమ సాహిత్య పత్రికల ఆవశ్యకత

విజయవాడలో శ్రీ బూర్గుల అభిభాషణ

విజయవాడ, మే 9

ఈ రోజు ఉదయం 10 గంటలకు గాంధీనగరంలో "నవభారతి" కార్యాలయ ప్రారంభోత్సవము అతి వైభవముగా జరిగినది. కేరళ గవర్నర్ డాక్టరు బూర్గుల రామకృష్ణరావుగారు కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భములో జరిగిన మహాసభకు విజయవాడ పురప్రముఖులు, సాహిత్యవేత్తలు, రాజకీయ నాయకులు పలువురు విచ్చేసినారు. సభకు విజయవాడ మునిసిపల్ చైర్మన్ డాక్టరు జయ్యల దక్షిణామూర్తిగారు అధ్యక్షత వహించారు.

"నవభారతి" పత్రిక ప్రధాన సంపాదకులు చదలవాడ పిచ్చయ్యగారు అధ్యక్షులను, ప్రారంభకులను వేదికపైకి ఆహ్వానించి పుష్పమాలాంకృతులను గావించిరి.

వందేమాతరం ప్రార్థనా గీతంతో సభ ప్రారంభమైనది. వేద మంత్ర పఠన సాగుతుండగా కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు "నవభారతి" కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిపారు. పిమ్మట ఇలా ప్రసంగించారు:

"నేను వేరే రాష్ట్రానికి గవర్నర్‌గా వెళ్ళిన తరువాత విజయవాడ రావడం ఇదే ప్రప్రథమం, కొందరు మిత్రులు కొన్ని కార్యక్రమాలు ఏర్పాటుచేసి నన్నిక్కడికి రప్పించారు ముఖ్యంగా మిత్రులు శ్రీ పిచ్చయ్యగారు నన్నిక్కడికి రప్పించారు. వారు సాహిత్యంలోనూ, రాజకీయాల్లోనూ అఖండ కృషి గావించినవారు. వారి రచనలు అనేకం నేను చదివాను.

"ఈనాడు రాజకీయ రంగంలోను, సాహిత్యంలోను నూతన చైతన్యాన్ని కలిగించే పత్రిక అవసరం ఎంతైనా ఉన్నది. పూర్వం శ్రీ వీరేశలింగం పంతులు, శ్రీ కాళీనాథుని నాగేశ్వరరావు పంతులుగార్లు పత్రికలు స్థాపించి దేశంలో ఉజ్జ్వలమైన సాహితీ సేవ కావించారు. సాహిత్య రంగంలో అంధుల కృషి అపారమైనది. నా చిన్నతనంలో అనేక ఉత్తమ పత్రికలు వెలువడడం నే నెరుగుదును. కాని అవి అనతి కాలంలోనే ఆగి పోవడం జరుగుతూ వచ్చింది. ఇంత విశాలమైన, ఇంతటి సాహితీ సంపద గలిగిన ఆంధ్రదేశంలో ఉత్తమ సాహిత్య పత్రికా పేర్కొనదగినది ఒక్క 'భారతి' మాత్రమే. కొత్త రాష్ట్రాలు ఏర్పడిన తరువాత ఉత్తమ సాహిత్య పత్రికల అవసరం ఎంతైనా ఉన్నది. అన్ని రాష్ట్రాలూ తమయా భాషల పురోభివృద్ధికి పత్రికలు వెలువరించ వలసి ఉన్నవి. భారత దేశంలో అన్ని రాష్ట్రాల వారూ సాహిత్య పత్రికల ద్వారా ఒకరి సంస్కృతిని మరొకరు అవగతం చేసుకుని జాతిసమైక్యతకు కృషి సల్పవలసిన అగత్యం ఈనాడు ఎంతైనా ఉన్నది. నేనప్పుడు కేరళనుంచి వస్తున్నాను. ఆరాష్ట్రంలో జనసంఖ్య 1 కోటి 80 లక్షలు. 80 దినపత్రికలు, 2 మాసపత్రికలు, మలయాళంలో వెలువడుతున్నాయి. 1 హిందీ పక్షపత్రిక, 2 హిందీ వార పత్రికలు కూడా ఉన్నాయి. వీటితో పోల్చిచూస్తే మనం చాలా వెనుకబడిఉన్నామని చెప్పవలసి ఉంటుంది. 80 మలయాళీ దినపత్రికల్లోనూ ముఖ్యమైనవి, పురాతనమైనవి 15 ఒక్క 'మాతృభూమి' అనే పత్రిక లక్షప్రతులు అమ్ముడు పోతున్నాయి. మన ఆంధ్రలో 6 దిన పత్రికలుమాత్రమే ఉన్నాయి. అవుకూడ తమిళ, కన్నడ రాష్ట్రాలతో పోల్చిచూస్తేకూడా మనం పత్రికాపఠనంలో చాలా వెనుకబడిఉన్నట్టు స్పష్టమౌతుంది. కనుక మనదేశంలో ఇలాంటి పత్రికలు ఇంకా అనేకం వెలువడాలని ఆశిస్తున్నాను. అవి అచిరకాలంలోనే ఆగిపోకుండా చిరస్థాయిగా నిలిచేటట్లు అంతాసహకరించాలని కోరుతున్నాను రాజకీయాలను వదిలేసి భారతీయ సాంస్కృతిక ఐక్యతను ప్రతిక్ద్వారా ప్రచారం చేయవల

కమ్యూనిస్టుపార్టీ భవితవ్యం

రాష్ట్ర నాయకుల ఆశాభావం

హైదరాబాద్, మే 4

కమ్యూనిస్టు ఉద్యమం అంతర్జాతీయ రంగంలో సాధించిన మహాత్మ్యాల దృష్ట్యానూ, భారత దేశంలో కేరళ ప్రభుత్వం సాధించిన మహాత్మ్యాల దృష్ట్యానూ ఆంధ్రప్రదేశ్‌లో గూడా కమ్యూనిస్టుపార్టీకి గొప్ప అవకాశాలున్నాయని ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గసభ్యుడైన శ్రీ టి. సత్యనారాయణగారు ఉద్ఘాటించారు.

బాకర్‌బాగ్‌లో జరిగిన కమ్యూనిస్టుపార్టీ సభలో జండా ప్రతిష్ఠాపనోత్సవంచేస్తూ ఆంధ్రప్రదేశ్ రాజధానిలో కమ్యూనిస్టుపార్టీని పటిష్ఠం చేయాలనీ, సామాన్య జనసంస్థగా చేయాలనీ శ్రీ సత్యనారాయణగారు ఉద్బోధించారు.

హైదరాబాద్‌నగర కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ కె. ఎల్. మహేంద్రి సభను ప్రారంభిస్తూ, దేశంలోనూ, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీలో అంతఃకలహాలు ప్రబలిఉండడంవల్ల కాంగ్రెసుకు ప్రత్యామ్నాయపార్టీ కమ్యూనిస్టుపార్టీయేఅని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. 'ప్రజల క్షేమలాభాలకు విరుద్ధంగా కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానాన్నీ, ప్రజాస్వామ్యశక్తులను జయప్రదంగా ఎదుర్కొన జాలకపోతే అభివృద్ధి నిరోధకమైన పక్షాలు తలఎత్తే ప్రమాదం ఉన్నది ముస్లిములలో నిరుద్యోగబాధను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించకపోవడంవల్ల మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ తలఎత్తింది. ఇలాగే ఇతర అభివృద్ధినిరోధక పక్షాలు తలఎత్తుతవి చరిత్రాత్మకమైన అమృతసర్ కాంగ్రెస్ నిర్ణయ సంస్థను బలపరచడానికి చాలావరకు తోడ్పడింది' అని శ్రీ కె ఎల్ మహేంద్రఅన్నారు.

మొదట సభర్యాత కమ్యూనిస్టుపార్టీ కమిటీ నివేదికను శ్రీ దేవరాజ్ చదివారు.

మౌలానా అబాద్, శ్రీ టి. ప్రకాశం, కవివల్లోతాల్, బి. సాంబమూర్తి గారల మరణానికి సభవారు సంతాపం తెలిపుచ్చారు.

ఇప్పుడు తెలంగాణా చిరసాలలలో నిర్బంధించబడి ఉన్న కమ్యూనిస్టు ఖైదీలను విడుదల చేయాలని మరొక తీర్మానం కోరుతున్నది. అణ్వస్త్ర పరీక్షలను ఆపుచేయాలనీ, అణ్వస్త్రాలను నిషేధించాలనీ కోరుతూ 84 రోజులు నిరశన వ్రతం పూర్తిచేసిన ప్రొఫెసర్ జోన్ స్లాకు సభవారు జోహారులు అర్పించారు.

ఇప్పుడు, మీరు ఇండ్లకు కూడా ఒకబొను టిన్నులతో తీసుకు వెళ్ళవచ్చును.

(Khan & Sons)

పెళ్లిళ్లకు

ప్రత్యేకస్టాకు

బజార్స్, బెంగుళూర్, కంచి

చీరలు

ఎల్లప్పుడు "భారత దర్బార్" అగర్‌బత్తీలనే వాడండి!



(Jamsheed)

ప్రభుత్వ సేనలచే విప్లవవాదుల విమానం కూల్చివేత

జకార్తా, మే 3

మోలుకాస్‌లోని అంబన్ పట్టణం పైదాడి చేసిన విప్లవవాదుల బి-26 బాంబర్ విమానాన్ని ఇండోనేషియా ప్రభుత్వ విమాన విధ్వంసక శతఘ్నులు మే ఒకటవ తేదీన నేల కూల్చాయని నేడు ప్రకటించబడినది.

'ఆక్‌ఆక్' శతఘ్నుల దాడికి బెద్దలై ఆ విమానం సముద్రంలో కూలిపోయినట్టు ఒక సైనిక ప్రకటన వెలువడిన దని అంటారా వార్తా సంస్థ తెలుపుతున్నది.

ఆరోజునే అంబన్‌పై దాడి చేసిన విప్లవకారులు మరొక విమానంపై కూడా బాంబులు జరిపారని, ఒక రెక్కలో నుంచి పోగ క్రమ్ముకొని బయటకు వస్తుండగా ఆవిమానం అదృశ్యమై పోయిందని అనధికార వర్గాల వార్తలు తెలుపుతున్నవి.

మొదటి విమానం కూలిపోయిన స్థానాన్ని కనుగొనడానికి ప్రభుత్వ దళాలు ప్రయత్నిస్తున్నాయని అంటారా తెలిపింది.

ఇది ఇలా ఉండగా మధ్యసుమత్రాలోని టెండాంగ్ ఆంపట్, ఉత్తర కలిమంటాన్‌లను ప్రభుత్వ సేనలు ఆక్రమించుకున్నాయని గత బుధవారం నాడు ఇక్కడ ప్రకటించబడినది.

— —

శ్రీ శివ పంచాక్షరీ మహాయజ్ఞం

నిజామాబాద్, మే 3

నిజామాబాద్ శ్రీ కంఠేశ్వర మందిర సంచాలకులు శ్రీ నిర్మల అంబయ్య సిద్ధాంతిగారు ఇలా వ్రాస్తున్నారు.

శ్రీ కంఠేశ్వర క్షేత్రమునందు హేవళంబి నామసంవత్సరమున ప్రారంభింపబడిన శత కోటి శివనామసముల్లేఖన కార్యక్రమములో ఇప్పటికి దశకోటి శివనామములు పూర్తియైనవి. దశకోటి కొకమారు కోటి హోమాత్మకమగు శివ పంచాక్షరీ మహాయాగము జరుపబడవలసి యున్నది. ఈ మహాయాగము విళంబినామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ పంచమి (28-5-58) ముక్తి క్షేత్రమగు హరిద్వార క్షేత్రమున పారంభింపబడును.

లోక కల్యాణార్థమై జరుపబడు పంచాక్షరీ మహాయాగమున చతుర్వేద పారాయణ, అష్టాదశ పురాణేతిహాస పఠనము, ప్రస్థానత్రయ, భాష్య ప్రవచనము, లక్ష బిల్వ, లక్షకుంకుమార్చనలు జరుగును, ఈ యాగము కోటి హోమములుగలదియగుటచే ధీరోదార స్వభావులగు భక్త వర్యులు ఒక్కొక్క కుండమునకు సరిపడు 500 రూప్యము లొసంగినచో వారు స్వయముగా నైనను వోమము గావించి, రుద్రయాగ ఫలమును పొందగలరు భక్తాదు లెల్లరు శివ పంచాక్షరీ మహాయాగముకై ధనరూపమునైనను వస్తురూపమునైనను స్వహస్త సరహస్తములతో యథాశక్తి సాహాయ మొసగి పరమేశ్వరుని దయకు పాత్రులు గావలెనని కోరుచున్నాను.

బొగ్గులకుంట వినోబా రాత్రి పాఠశాల

హైదరాబాద్, మే 3

బొగ్గులకుంట వినోబా రాత్రి పాఠశాల వార్షిక బహుమాన ప్రదానోత్సవం మే 7వ తేదీ రాత్రి 8-30 కు జరుగుతుంది. అధ్యోక్షులు శ్రీ జి. రాములుగారు అధ్యక్షత వహిస్తారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ సి. ఎన్ శాస్త్రిగారు బహుమానాలను పంచుతారు. సాంస్కృతిక కార్యక్రమం గూడా నిర్వర్తించబడుతుంది.

— —

జపాన్ పరిస్థితిపై కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం పరిశీలన

న్యూఢిల్లీ, మే 4

కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ సెక్రటేరియట్ సభ్యులు ఈ రోజు హైదరాబాద్ ఇక్కడ సమావేశంలో జపాన్ పరిస్థితిపై చర్చలు జరిపారు. మే 8వ తేదీన కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.

సహకార సంస్థ పరీక్ష ఫలితాలు

ఆంధ్ర కేంద్ర సహకార సంస్థవారు జరిపిన పరీక్షల ఫలితాలు ఈ దిగువ ప్రచురింపబడినవి:

సహకారం

ప్రథమశ్రేణి.

182 మాత్రమే

ద్వితీయశ్రేణి

4 13 19 21 22 27 to 30 34 38 to 42. 44 45 48 to 50 53 71 to 73 75 76 86 90 92 97 98 102 104 107 108 112 to 114 115 117 to 119 125 127 131 136 139 144 145 152 154 155 157 164 169 170 171 173 175 184 190 193 201 203 209 212 214

ఆడిటింగ్

ద్వితీయ శ్రేణి

1 4 8 10 14 20 21 24 27 33 to 36 38 41 42 48 49 50 54 to 56 59 60 61 62 64 to 66 69 73 74 77 78 82 83 88 89 91 95 101 105 107 108 109 112 114 116 121 140 147 150 151 154 155 158 161 163 168 171 200 205 208 209 214 o 217.

బ్యాంకింగ్

ద్వితీయ శ్రేణి

9 11 14 to 17 23 29 38 39 42 48 49 56 to 58 63 70 71 73 75 86 90 93 94 106 108 115 123 127 133 138 143 155 156 160 166 174 184 209 213 214 218

బుక్‌కీపింగ్

ప్రథమ శ్రేణి

14 24 28 37

ద్వితీయ శ్రేణి

6 18 29 31 32 41 49 54 58 60 61 89 91 96 101 108 114 119 124 125 157 171 178 198 208 209 211

— —

లండన్‌లో బస్సు పనివారి సమ్మె

పెచ్చు జీతాల కోసం

లండన్, మే 4

పెచ్చు జీతాల కోసం లండన్‌లో 50 వేల మంది బస్సు పనివాళ్ళు నేటి అర్ధరాత్రి నుంచి సమ్మె జరుపబోతున్నారు. సమ్మె బహుశా 15 రోజులపాటు జరుగవచ్చునని భావించబడుతున్నది. మొత్తం 8,400 బస్సులు, ట్రాలీ బస్సులు కోచాలను కలిగి ఉన్న లండన్ రవాణాశాఖకు ఈ సమ్మె మూలంగా వారానికి 450,000 స్టర్లింగ్ నష్టం రావచ్చునట.

— —

జూరిచ్‌లో శ్రీజయప్రకాశ్ నారాయణ

జూరిచ్, మే 4

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న రాత్రి విమానంలో ఇక్కడికి వచ్చారు.

ఇక్కడికి చేరుకొన్న వెంటనే ఆయన నేరుగా రైలులో డిటర్ ప్లేస్ (సెంట్‌గాల్)కు వెళ్ళారు. అక్కడ ఆయన ఒక చికిత్సాలయంలో చేరారు.

శ్రీ జయప్రకాశ్ బాగా అలసిపోయారని ఆయనకు మంచి విశ్రాంతి అవసరమని ఆయన మిత్రులు తెలిపారు

అమెరికాలో 'నలదమయంతి' నాటక ప్రదర్శన

వాషింగ్టన్, ఏప్రిల్ 31

న్యూయార్కు నగరంలో ఉన్న కింగ్-లోయిత్ చిల్డ్రెన్స్ థియేటరు వారు (మన భారత ఉపాఖ్యాన నలదమయంతి (ప్రణయం) నాటకాన్ని ప్రదర్శించారు.

ఆ బాలల ప్రదర్శనాన్ని ప్రేక్షకులూ, విమర్శకులూ ప్రశంసించారు. ఆ నాటకాన్ని బాగుతంగా పదిలపరుద్దామనే ఉద్దేశంతో ఫొటోగ్రాఫిక్ ఆర్టిస్టు థల్మా ప్రెస్కాట్ దీనిని చలనచిత్రంగా రూపొందించారు.

ఈ చలన చిత్రాన్ని టెలివిజన్ ద్వారా అమెరికా అంతటా ప్రసారం చేశారు. బ్రస్సెల్స్‌లో జరిగే ప్రపంచ ప్రదర్శనంలో ప్రదర్శించడానికి దీనిని ఎన్నుకొన్నారు. త్వరలో భారతదేశంలోకూడా ఈ చిత్రం ప్రదర్శింపబడనున్నది.

— —

హైదరాబాద్, మే 4

అఖిల భారత మార్వాడీ సమ్మేళనం సమాఖ్య మార్వాడీల విద్యాభివృద్ధికి సాంఘిక జీవన సంస్కారానికి మాతృదృష్టి చేస్తుందని సమాఖ్య కార్యదర్శి శ్రీ నందకిషోర్ జలన్ కె తిక్కడ ఇక్కడ తెలిపారు.

బుధవారం, మే 7, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్; కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 ఎస్. సి. వి. జగన్నాథాచార్యులు 7-45 కన్నడమున వార్తలు 8-00ఆంగ్లమున వార్తలు 8-15హిందీలోవార్తలు 8-30 కర్ణాటక సంగీత పాఠము 8-45 కయూమ్‌మహల్ స్సేవ్: సారంగి 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 నాటియా 12-50 మరాటీలో వార్తలు 1-00కన్నడమున కార్యక్రమము 1-30 శాస్త్రీయ సంగీతము 1-50 తెలుగున వార్తలు 2-00 సుగమ సంగీతము 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగమ్ సంగీత్ 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ; విశేషాలేమిటి? జానపద గేయము, పల్లా కాలానికి ఆరోగ్య సూచనలు (ప్రసంగము) మార్కెట్ సమీక్ష, ప్రభుత్వ విషయాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ; భీష్మ పర్వమునుండి పురాణ కాలక్షేపము 7-30 మహామంత్రులు: రాతుడు (ప్రసంగము) 7-40 విరామ సంగీతము 7-45 ఆటల కార్యక్రమం; స్నేహలతా భూపాల్ 7-55 విరామ సంగీతము 8-00 కీలుబొమ్మలు: నాటిక 8-30 జాతీయ కార్యక్రమము 8 59 సుగమ్ సంగీత్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉరుదూలో వార్తలు 9-30 డి. సరోజ వాతాపిగణపతింభజే-హంసధ్వని (ఆది) దీక్షితర్, ఎంతసేర్పువాడయ రవిచంద్రిక (ఆది) త్యాగరాజు జావళీ-భరణి (ఆది) 10-00లోంతాయ్ నుండి రిలే 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 ఎస్. సి. వి జగన్నాథాచార్యులు 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలోవార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 శాస్త్రీయ వాద్య సంగీతము 1-30 ఆకాశవాణి రికార్డులు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మహామంత్రులు: రాతుడు (ప్రసంగము) 7-40 ఫిల్మ్‌గీతాలు 8-00 కీలుబొమ్మలు: నాటిక 8-30 జాతీయ కార్యక్రమం 8-50 విరామ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఎస్ సి వి జగన్నాథాచార్యుల 10-00 శృంగారం శ్రీ పాచార్యుల 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

— —

నిద్ర వ్యాధి మీద నైజీరియా విజయం

లండన్, మే 5

నిద్ర వ్యాధిని నిర్మూలించటంలో నైజీరియా గొప్ప విజయాన్ని సాధించిందని, ఆ ప్రాంత వైద్య పరిశోధకులు తెలుపుతున్నారు. 1958లో కొన్ని వైద్య బృందాలు సుమారు 4 లక్షల మంది నివాసులను పరీక్షించినప్పుడు, అందులో 34,864 మంది నిద్రవ్యాధి ఉన్నటువంటి వారుగా తేలింది. అంటే సూటిగా సుమారు 8½ వంతులమంది నిద్రవ్యాధితో బాధపడుతున్నారన్నమాట. 1957లో ఇదినూటికి 0.15 వంతులు మాత్రమే ఉంది.

— —

పంట రక్షణ పద్ధతులలో బ్రిటన్‌లో భారతీయుని శిక్షణ

లండన్, మే 5

క్రిమికీటకాలు తదితర తెగుళ్ళను నిరోధించటానికి బ్రిటన్ తయారుచేసిన నూతన పద్ధతులందు భారతప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖలోని బి. కె. వర్మ అనే సాంకేతికనిపుణుడు ప్రస్తుతం బ్రిటన్‌లో శిక్షణ పొందుతున్నాడు. కొలంబో ప్రణాళిక కింద ఏర్పాటు చేయబడిన ఈ శిక్షణ తరగతి ముగింపు సమావేశాలు జరుగుతుంది అతడు ప్రస్తుతం ఎస్సెక్స్‌లో కాఫ్ వాల్డెన్ వద్దగల ఒక ప్రసిద్ధ సంస్థ పరిశోధన కేంద్రంలో శిక్షణ పొందుతున్నాడు. దీనితర్వాత ప్రభుత్వ వ్యవసాయశాఖ పరిశోధన కేంద్రంలో శిక్షణ పొందుతాడు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255

5-5-1958 సోమవారం

సన్నబియ్యం కొ॥	58-0-0	64-0-0
సన్నబియ్యము పా॥	76-0-0	80-0-0
దొడ్డు బి॥ కొ॥	43-0-0	47-0-0
,, పా॥	52 0-0	56-0-0
బి॥ అక్కుల్లు కొ॥	53-0-0	54-0-0
19వ నెంబరు	49-0-0	58-8-0
గొట్టెబియ్యం	42-0-0	48-0-0
24 నెంబరు బి॥	68-0-0	64-0-0
,,	68-0-0	71-0-0
కుసుమ బి॥ కొ॥	55-0-0	55-12-0
,,	58-0-0	59.0-0
ఢిల్లీభోగాలు	56-0-0	57-0-0
,,	60-0-0	61-0 0
కె.12బియ్యము	58-0-0	58-8-0
,,	59-0-0	60-0-0
జొన్నలు-తెల్లవి	88-8-0	85-0-0
పసుపు	48-0-0	53-0-0
కందులు	44-8-0	47-18-0
ఎర్రకందులు చి॥	48-0-0	49-8-0
పెసలు	59-8-0	58-0-0
మినుములు	51-10-0	58-0-0
అంకలు	—	—
శనగలు	87-9-0	88-9-0
ఉలవలు	88-0-0	84-0-0
బెల్లము	88-0-0	87-8-0
మిర్చి	180-0-0	185-0-0
చింతపండు	88-0-0	47-0-0
ఉల్లిగడ్డ	9-0-0	11-8-0
గోధుమలు	60-0-0	65-0-0
ఎర్రగోధుమలు	58-0-0	—
కుసుమలు	42-0-0	44-0-0
నువ్వులు	100-0-0	110-0-0
ఇలాతిపలుకు చి॥	60-0-0	—
ఇలాతిపలుకు పె॥	81-0-0	82-0-0
అమిదాలు	58-0-0	58-12-0
పత్తిగింజలు	29-0-0	30-0-0
మావె 12 నేర్లు	—	15-8-0
కందిపప్పు పె॥	60-0-0	62-0-0
కందిపప్పు చి॥	54-0-0	57-0-0
మినప పప్పు	72-0-0	74-0-0
పెసర పప్పు	79-0-0	80-0-0
శనగ పప్పు	43-8-0	45-8-0
సిరశనగపప్పు	54-0-0	71-0-0
లంకపప్పు	44.0-0	45-8-0
ధనియాలు	52-9-0	79-12-0
యిలాతికాయ	57-0-0	58-0-0

— —

దెబ్బడ భూమయ్య, నారాయణ వెండి బంగారం నగల వర్తకులు, సిద్దిఅంబర్ బజారు, హైదరాబాద్-జ, ఫోన్ నెం॥ 5290

తేజాపు బంగారం	112-75
కిసాన్ మార్కు బిళ్లలు	118-00
వెండి తు॥ 100 కి	197-00
వెండి తు॥ 1 కి	2-00
నవరసు	71-50

— —

ఎగువ సభలో వైశ్యులకు ప్రాతినిధ్యం

నల్లగొండ సభ అభ్యర్థన

నల్లగొండ, మే 4

ఎగువ సభలో వైశ్య సంఘానికి తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని గత శుక్రవారంనాడు ఇక్కడ జరిగిన వైశ్యుల సభ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్నికోరింది ఈ సభకు దేవరకొండ మునిసిపాలిటీ వైస్ చైర్మన్ శ్రీ ఆర్. ఎస్. గుప్తా గారు అధ్యక్షత వహించారు వైశ్యులు ఎల్లప్పుడూ కాంగ్రెస్ అభిమానులనీ స్వాతంత్ర్య పోరాటం విజయానికి వారు తమ తోడ్పడినారనీ తీర్మానం చేస్తూ, దేశము యొక్క వాణిజ్య వ్యాపార జీవితంతో వారికిగల సంబంధాన్ని బట్టి విచారించినా ఎగువసభలో తగినంత ప్రాతినిధ్యం పొందడానికి వారు అర్హులని సభవారు అభిప్రాయపడిన తీర్మానం తెలుపుతున్నది

— —

మెట్టుపల్లి తాలూకా పంచాయితీ అధ్యక్షుల సంఘం

కోరుట్ల, మే 3

మెట్టుపల్లి తాలూకా పంచాయితీ అధ్యక్షులు ఇటీవల ఇక్కడ జిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ ఎమ్. ఎ. జబ్బార్ అధ్యక్షతన సమావేశమై, తమ సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

శ్రీ బి. గోపాలమల్లేశం అధ్యక్షుడుగాను, శ్రీ వి. వెంకటరాజేశ్వరరావు కార్యదర్శిగాను, శ్రీ రంగారావు ఉపాధ్యక్షుడుగాను, శ్రీ రాజగోపాలరావు సహాయ కార్యదర్శిగాను, శ్రీ లక్ష్మణరావు కోశాధికారిగాను ఎన్నికైనారు.

ఆ తర్వాత మూడు రోజులపాటు కరీంనగర్ డివిజనల్ పంచాయతీ ఇన్స్పెక్టరు శ్రీ ఎస్. పి. పాంచందర్ గారు శిక్షణ తరగతులను నిర్వహించారు.

బోధన్‌లో మే డే ఉత్సవాలు

బోధన్, మే 4

నిజాం చక్కెర ఫ్యాక్టరీ కార్మికులు మే డే ఉత్సవాలను వైభవంగా జరిపారు. ఈ ఉత్సవాల సందర్భాన ఆటపోటీలు జరిగాయి. చక్కెరఫ్యాక్టరీ పనివారి మ్యూచ్యుయల్ బెనిఫిట్ ఫండును ప్రధాన రసాయన శాస్త్రజ్ఞుడు శ్రీ ప్రధాన్ ప్రారంభించారు. ఉరేగింపులు, సభలు గూడా జరిగాయి. ఈ ఉత్సవాలు ఏప్రిల్ 27న ప్రారంభమైనవి. ఆరోజున శ్రీ ఎస్. వి గిరిగారు ఫుట్‌బాల్ టూర్నమెంటును ప్రారంభించారు.

మే డే నాడు కాలనీలోనూ, వివిధ క్షేత్రాలలోను పతాకా వందనోత్సవాలు జరిగాయి. నర్సాపూరు షేతం ఉద్యోగస్తులు, కార్మికులు పోలీసు కాల్పులలో మరణించినవారి యొక్క, అంగ వికలులైనవారి యొక్క కుటుంబాల సహాయార్థం రూ. 300 విలువగల వెండి ఇచ్చారు. ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంచిపెట్టారు శిశువుల పార్కులో శిశువుల ఆటపోటీలుజరిగాయి. శ్రీ గిరి బహుమానాలు పంచిపెట్టారు. తరువాత కార్మికుల సమ్మేళన జరిగింది

మజ్దూర్ సభ వారు స్థాపించిన మ్యూచ్యుయల్ బెనిఫిట్ ఫండును శ్రీ ప్రధాన్ ప్రారంభిస్తూ, కార్మికులు కేవలము ఆదరోళనా పరులు మాత్రమే కాకుండా, నిర్మాణాత్మకమైన దృష్టి గలవారనడానికి ఈ సంస్థ నిదర్శనమని అన్నారు.

ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు శ్రీ టి. కె. బ్రహ్మ ఒక సందేశం పంపుతూ దేశ సౌభాగ్యానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడమే మే డే సు జరుపడానికి ఉత్తమ మార్గమని అన్నారు. శ్రీ గిరిగారు శ్రీ బ్రహ్మ వెలిబుచ్చిన భావాలను అనువదిస్తూ ఈ భావాలు ఆచరణలో పెట్టబడతవని ఆశించారు.

ఈ ఉత్సవ సందర్భాన సాంస్కృతిక కార్యక్రమం కూడా జరుపబడింది.

— —

ఉపాధ్యాయ వృత్తి స్థాయి పెంపుదలకు కృషి

నగరంలో సంస్థ స్థాపనకు సన్నాహాలు

హైదరాబాద్, మే 5

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయుల సంఘం వారు నగరంలో స్థాపించదలచిన ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ పథకాన్ని సమర్థించి మరొక ముత్న ముసాయిదాను సిద్ధపరచారనీ, శ్రీ ఉరుపుటూరి రామచంద్రాచార్యులవారు అధ్యక్షులనీ, శ్రీ ఎస్. కృష్ణారావు కన్వీనర్‌గానూ, శ్రీయుతులు బిలిల్ వాసన, బి. వి. శివయ్యగారలు సభ్యులుగానూ ఒక ఉపసంఘం నియమింపబడినది

సంఘ కార్యవర్గం గత శనివారాలు ఇక్కడ సమావేశమై పైన సంఘాన్ని నియమించినది.

ఈ సంస్థ ఉపాధ్యాయులకు పలికరణలలోను, ప్రయోగాలలోను, శిక్షణ అకాడెమిక్ కార్యక్రమాలలోను అవసరమైన శిక్షణ నిచ్చి ఉపాధ్యాయ వృత్తి స్థాయిని పెంచడానికి కృషి చేస్తుంది

విద్యా స్థాయి దిగజారిపోవడానికి కారణాలేమిటో తెలుసుకోడానికి కమిటీలను ఏర్పాటు చేయబడనున్న కమిటీలో తొమ్మిది మంది ప్రముఖ విద్యావేత్తలను సభ్యులుగా నియమించడానికి కార్యవర్గం అంగీకరించినది. ఈ కమిటీ ఒక ప్రశ్నావళిని తయారు చేసి ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం దానిని విడుదల చేస్తుంది. అవసరమైన సాక్ష్యములను సేకరించిన తర్వాత ఈ కమిటీ ఒక నివేదిక సమర్పిస్తుంది ఈ నివేదికకు తుది స్వరూప మివ్వబడిన అనంతరం, అది ప్రభుత్వానికి తగు చర్యలు తీసుకోడానికై పంపబడుతుంది

— —

తుపాకి కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, మే 5

ఈ క్రింద పేర్కొనబడిన ప్రాంతంలో భారత సైన్యానికి చెందిన లీ ప్రైవెట్ రెజిమెంటు తుపాకీ కాల్పుల అభ్యాసం ఆరంభిస్తుంది. కాల్పుల అభ్యాసం 22-5-58 తేదీ ఉదయం 3 గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుంది. ఈ సందర్భంలో లంకిరెడ్డిపల్లి అను గ్రామం మాత్రమే ఖాళీచేయవలసి వుంటుంది. కాల్పుల వేళలలో పరిహద్దున వుండే గ్రామస్థులు ప్రమాద ప్రాంతంలోకి విద్యుక్తక్రమమతించబడరు. గ్రామస్థులు, మిలిటరీవారు ఉపయోగించే పరికరాలు ముఖ్యంగా బ్లైండ్ షెల్స్ బుల్లెట్ కూడదు ఎవరైనా అట్టి బ్లైండ్ షెల్స్‌ను చూడడం తటస్థించినట్లయితే గ్రామాధికారికి ఆ విషయాన్ని తెలియజేయవలెను ఆ పిమ్మట ఆ షెల్స్‌నుపారవేసం చేయుటకు గ్రామ

(మిగిలిన 4వ పేజీలో)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

(త్వరలో హైద్రాబాద్ స్టేట్ బ్యాంక్ గా ఖ్యాతి గాంచినది)

హెడ్ ఆఫీస్: హైద్రాబాద్

ఫారిన్ రెమిటెన్సీస్ తో సహా విదేశీ మారక వ్యవహారాలకు సంబంధించి అన్ని పనులు మాచే చేయబడును.

విశ్వమంతటా ఏజంట్లు, కరెస్పాండెంట్లు గలరు.

జయప్రదమైన 5 వ వారం!

పద్మ పిక్చర్స్ వారి

సైన్ క్లబ్

అశోక్‌కుమార్, కాంచనమాల, ముబారక్, భూమయ్య, పాలెన్, ఎన్. నజీర్, లేట్‌గోప్

అశోక్—హైద్రాబాద్

(Trupix) — విజయ రిలీజ్ —

విజయవంతమైన 13 వ సంయుక్త వారం!

బసంత్ పిక్చర్స్ వారి

శ్రీరామ భక్త హనుమాన్

(తెలుగు)

రాహత్‌మహల్ — ముషీరాబాద్ | రామా — కొత్తగూడెం | ప్రభాత్ — ఖమ్మం

(Cima) — పూర్ణా రిలీజ్ —

విజయవంతమైన 8 వ సంయుక్త వారం!

బి. ఏ. ఎస్. ప్రొడక్షన్స్ వారి

'చెంచులక్ష్మి'

నటీనటులు:
అంజలీదేవి,
నాగేశ్వరరావు,
ఎస్. వి రంగారావు,
రేలంగి,
ఎ. వి సుబ్బారావు,
పుష్పవల్లి,
సంధ్య,
ఇ. వి సరోజ,
గుమ్మడి
(గెస్టు ఆర్టిస్టు)

దీపక్‌మహల్
హైద్రాబాద్
హ్యాపీడైస్
సికింద్రాబాద్
రాజరాజేశ్వరి
వరంగల్

(Cima) — నవత మూవీ రిలీజ్ —

ది సిర్పూర్ లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్ (సెంట్రల్ రైల్వే)

మేనేజింగ్ ఏజంట్లు:—

బిర్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్

మామూలు సహజ సిద్ధమైన సిల్కుకు ఏ విధంగానూ తీసిపోని రీతిని అసిటేట్ రేయన్ నూలును, ఇతర రకాల నూలును విలక్షణంగా తయారు చేసే ఆధునిక యంత్రం గల పరిశ్రమలలో అగ్రగణ్యమైనది

సుందరమైనవి * మన్నికైనవి

తేలికైనవి * ప్రకాశవంతమైనవి

తూర్పు దేశాలలో ఎక్కడా మాడా అసిటేట్ పద్ధతిని సిల్కును తయారుచేసే ఫ్యాక్టరీ లేదన్నది గమనార్హం

తుపాకి కాల్పుల అభ్యాసం

(శివ పేజీ తరువాయి)

ధికారి ఆ విషయానికి సంబంధించి పోలీసులకు, కలెక్టరు ఆఫీసుకు తెలుపవలసివుంటుంది.

తుపాకి కాల్పుల అభ్యాసం జరుగు ప్రాంతం ఖాళీగావలసిన గ్రామం అంకిరెడ్డిపల్లి, ఇదమాద ప్రాంతానికి అవతల ఖాళీగానట్టి లేక కట్టుదిట్టం అవసరం లేని గ్రామాలు దిగువ పేర్కొనబడినవి. అయితే యీ గ్రామాల ప్రజలు గాని, లేక వశువులు గానీ ప్రమాద ప్రాంతం లోపలికి వచ్చుటకు అనుమతి ఇవ్వబడదు

హైదరాబాదు జిల్లాలో 1. మసీదుపేట, 2, బాబాగూడ 3 ఉప్పరపల్లి, 4 బొమ్మిరాన్‌పేట, 5 పిన్నల, 6 అప్పాజపల్లి, 7. ఉడ్డెమర్రి 8. యాకుత్పూర, 9. కేశవపూరు, 10 కిని, 11 యదగరపల్లి. 12 గండిసర్వంపల్లి, 13 ధర్మారం, 14 అంతాయపల్లి గ్రామాలు

నల్గొండ జిల్లాలో 1. రామలింగారెడ్డిపల్లి, 2, రంగాపూరు, 3 సర్వశపూర్ గ్రామాలు.

వాతావరణం

హైదరాబాద్, మే 5

కోస్తా ప్రాంతంలో అక్కడక్కడ జల్లులు పడవని.

రేపు సాయంకాలం వరకు వాతావరణ సూచన: తెలంగాణ, రాయలసీమ, కోస్తా జిల్లాలలో అక్కడక్కడ జల్లులు పడవచ్చును. జంటనగరాలలో కూడా జల్లులు పడవచ్చును.

జంటనగరాలలో ఉష్ణోగ్రత. గరిష్ఠ ఉష్ణోగ్రత 94 డిగ్రీలు; కనిష్ఠ ఉష్ణోగ్రత 79 డిగ్రీలు.

నేడు ఉదయం 8-30 గంటలకు 84 డిగ్రీలు.

సెంట్రల్ రైల్వే

న్యూఢిల్లీ, మద్రాసుస్టేషన్ల మధ్య వారంలో రెండు సార్లు నడిచే 21 జూన్, 22 అప్ డీలక్స్ ఎక్స్‌ప్రెస్ ఫస్టుక్లాసులో ఎయిర్ కండిషన్ ఏర్పాట్లులేని మూడవ క్లాసు లోగీలుకూడా ఏర్పాటు చేయబడినవని ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయడమైనది.

12వ ఆఖరివారం!

భూకైలాస్

ఎ. వి. ఎం వారి

AVM

అలంకార్

సికింద్రాబాద్

ఆటల సమయాలు:

6-00, 9-30.

- కర్ణాటక రిలీజ్ -

(Trupix)

నేడే చూడండి! నేడే చూడండి!!

పొన్నలూరి బ్రదర్స్‌వారి

శోభ

ఎస్. టి. రామారావు, అంజలీదేవి, రాజసులోచన, ముక్కామల, రేలంగి, హేమలత, డాక్టర్ శివరామ కృష్ణయ్య, రమణారెడ్డి

సాగర్ హైదరాబాద్ (Cima)

చిత్ర సికింద్రాబాద్

మార్కండేయ వరంగల్

- పూర్ణా రిలీజ్ -

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేట్ సమావేశం

హైదరాబాద్, మే 5

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేట్ అత్యవసర సమావేశం ఈనెల 15వ తేదీన జరుగుతుంది. సమావేశానికి హాజరయ్యే సభ్యులకు వసతి సౌకర్యాలు కొత్త నగరములోఏర్పాటు చేయవలసిందని తిరుపతి, తిరుమల దేవస్థానం అధికారులను కోరినామనీ వసతి సౌకర్యాలు గౌరవ్యవేసుకోదలచిన సభ్యులు, తాము తిరుపతికి చేరే సమయం వగైరా వివరాలు సూపరింటెండెంట్- టి. టి. దేవస్థానముల కొత్త నగరం, తిరుపతి అనే చిరునామాకు వెంటనే తెలియజేయవలసిందని, విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు ప్రకటించారు

గ్రామ నాయకుల శిక్షణ శిబిరం

హైదరాబాదు, మే 8

అమీనగల్లు యస్. ఇ. యస్. బ్లాకు కింద వున్న జలపల్లి గ్రామంలో 1958 మే 14 నుంచి 16వ తేదీ వరకు గ్రామ నాయకుల శిక్షణ శిబిరమొకటి ఏర్పాటు చేయబడుతుంది.

చక్కెర ఎగుమతుల సమస్య

(1వ పేజీ తరువాయి)

నికి తీసుకున్నారా? అని అడిగారు. ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ సమాధానం చెప్పుతూ, చక్కెర ఎగుమతి చేయడం వల్ల దేశంలో ధరలు హెచ్చుతవని అంగీకరించారు ఈ విషయం గూడా విచారణలో ఉన్నదనీ, అన్ని విషయాలనూ విచారించే ప్రభుత్వం నిర్ణయం చేస్తుందని అన్నారు.

ఈ విషయంలో కేవలము చక్కెర మిల్లులవారితో మాత్రమేగాక టారిఫ్ కమిషన్‌తోను, ఇతర ప్రవీణులతోనూ ప్రభుత్వం సంప్రదించదలుస్తున్నదా? అని ఆచార్య రంగాగారు ప్రశ్నించారు

టారిఫ్ కమిషన్‌తో ఆలోచించే సూచన యేదీలేదనీ, ఈ సమస్య మంచి చెడ్డలను బట్టి ప్రభుత్వమే నిర్ణయం చేస్తుందని శ్రీ జైన్ సమాధానం చెప్పారు.

ఉపాధ్యాయుల జీవన వ్యయం

(1వ పేజీ తరువాయి)

లించిన తర్వాత దానిని ఆధారంగా చేసుకొని వేతనాల కమీషన్‌కు నివేదిక సమర్పించబడుతుంది.

ఈ లెక్కల వివరాల సేకరణ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నగరంలోని ఎకనమిక్స్ ఇన్‌స్టిట్యూట్ వారి సహాయ సహకారాలను అర్థిస్తున్నారు

ఉపాధ్యాయుల వేతనాల సమస్యను పరిశీలించడానికి ఒక వేతనాల కమిషన్ నియమింపబడటం అవసరమని పునరుద్ఘాటిస్తూ, కార్యవర్గం పే కమిటీతో జరిపిన చర్చలపై ప్రధాన కార్యదర్శి సమర్పించిన నివేదికను ప్రశంసించినది.

హైదరాబాద్, మే 5

హిందువులలో మాత్రం బహుభార్యాత్వం నిషేధించటం వల్ల భవిష్యత్తులో దేశ ఐక్యత దెబ్బతినగలదని రామరాజ్య పరిషద్ సంస్థాపకుడు స్వామికరపాత్రజీ నేడిక్కడ అన్నారు.

కేవలం 'గాలి అంచనాలు'

బడ్జెటింగ్ పద్ధతులు మారాలని పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సూచన

న్యూఢిల్లీ, మే 5

సివిల్ పద్దుల క్రింద జరిగే కర్చులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తయారుచేసే అంచనాలు కేవలం గాలి అంచనాలు అని మాత్రమే అనిపిస్తున్నాయని పార్లమెంటు పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ నేడు ఒక నివేదికలో ప్రభుత్వాన్ని విమర్శించినది."

1953-54, 1954-55 సంవత్సరాలకు సంబంధించిన సివిల్ ఎకౌంట్లను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయానికి రాక తప్పలేదని కమిటీ వారు తమ నివేదికలో పేర్కొన్నారు.

కమిటీ నివేదికను అధ్యక్షుడు శ్రీ టి ఎస్. సింగ్ నేడు లోక్‌సభకు సమర్పించారు. అంచనాల విషయంలోను, డబ్బు అజమాయిషీ విషయంలోను ప్రస్తుతం అవలంభించబడుతున్న పద్ధతులలో చాలా మార్పులు రావాలని నివేదికలో సూచించబడినది.

నివేదికలో ఇంకా ఇలా ఉన్నది.

"బడ్జెట్ తయారుచేసేవిషయంలోనైతేనేమి ఆర్థిక, పరిపాలక అజమాయిషీ విషయాలకు సంబంధించి అయితే నేమి ప్రస్తుతం అవలంబించబడుతున్న పద్ధతి క్రమంగా లేనట్టు కమిటీ కొన్నాళ్లుగా భావిస్తున్నది. ప్రథమ, ద్వితీయ ప్రణాళికల నిర్వహణలోను, కేటాయింపులలోను సాధించిన అనుభవంవల్ల బడ్జెటును తయారు చేయటంలోను, ఆర్థిక అజమాషీలోను ఉన్న కొన్ని లోపాలు బైట పడ్డాయి.

"ప్రాజెక్టుల నిర్వహణలో జరుగుతున్న ఆలస్యాన్ని గూర్చి, వివిధ ప్రాజెక్టుల కింద కేటాయించబడిన డబ్బులో ప్రతియేటా బోలెడన్ని మొత్తాలు ఖర్చు పెట్టబడకుండా మురిగిపోవటాన్ని గూర్చి పార్లమెంటు వారు, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీవారు ఎప్పటికప్పుడు అనేకసార్లు ఆందోళన ప్రకటించటం జరిగినది అయినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదు. 1953-54, 1954-55 సివిల్ పద్దులను పరిశీలించగా వివిధ మంత్రిత్వాలకు కేటాయించబడిన గ్రాంట్లలో బోలెడంత డబ్బు మురిగిన విషయాలు అనేకం కానవచ్చాయి, 1955-56 లో కూడా పరిస్థితి ఏమాత్రం అభివృద్ధి చెందనట్టు" ఆడిటర్ జనరల్ కమిటీ వారికి తెలియజేశారు.

డాక్టరేట్ బిరుదులు

(1వ పేజీ తరువాయి)

ఇప్పించామనీ. గ్రంథాన్ని కూడా ఆవిష్కరిస్తునందుకు సంతోషంగా ఉన్నదనీ ఆయన అన్నారు

పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు తదితరులు కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు. సభకు శ్రీ లక్ష్మీరంజనంగారు అధ్యక్షత వహించారు.

శ్రీ రామరాజుగారు కొన్ని గేయాలను సభికులకు వినిపించారు.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, మే 5

ఈనెల 10వ తేదీనుండి ఇక్కడ జరుగనున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశాల కార్యక్రమం తయారు చేయటానికిగాను కాంగ్రెస్ కార్యవర్గం రెండుసార్లుగా మొత్తం నాలుగు గంటలసేపు సమావేశమైంది

ప్లానింగ్ కమిషన్ తయారుచేసిన నివేదిక జాతీయ అభివృద్ధి సమితి చర్చలు దృష్ట్యా రెండవ పంచవర్ష ప్రణాళిక మార్పువిషయానికి సమావేశం చర్చలలో అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది.

ఆర్థిక మంత్రి పర్యటన

హైదరాబాద్, మే 5

ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ కె బ్రహ్మానందరెడ్డి గారు మే 8వ తేదీ రాత్రి 8-45 గం.లకు రైల్లో కొత్తఢిల్లీకి బైలుదేరారు. తిరిగి వారు 14వ తేదీ 6-15 గం.లకు హైదరాబాద్ వస్తారు.

డాగ్ హేమర్‌షెల్డ్

జెనీవా, మే 4

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హేమర్‌షెల్డ్ నేడు ఇక్కడికి వచ్చారు.

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarram-Jahi Road, Hyderabad. Editor K. S. Subrahmanyam

ప్రధాని నెహ్రూ నిర్ణయం

బ్రిటిష్ పత్రిక వ్యాఖ్య

లండన్, మే 5

ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆరోగ్యంపైనా, శరీర దార్ఢ్యంపైనా ఆధారపడి ఉండే పరిస్థితి భారత దేశానికి యేర్పడిందనే అభిప్రాయాన్ని డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక ఈ రోజున వెల్లడించినది.

తాను అలసిపోయినాననీ, పని చేసే ఉత్సాహం లేదనీ ఆయన ఒప్పుకున్నా, కాస్త్రీకరికంగా విశ్రాంతి పుచ్చుకునే తన వాంఛను త్రోసి రాజు చేసిన అతని అనుచరుల శక్తి విశ్వాసాలు ఆయనకు గర్వకారణం కాకుండా ఉండజాలదని ఈ కన్సర్వేటివ్ పత్రిక వ్రాసింది.

కార్యరూపం దాల్చని తన జెనరింపు కీచులాడుకుంటున్న కాంగ్రెస్ పార్టికి ఐకమత్యము, బలము కలిగిస్తవని శ్రీ నెహ్రూ ఆశించవచ్చు హిందూ మతావేశపరులను ప్రతిఘటించే అధికారము, సామాజిక వ్యవస్థకు దారి తీసే తన ఆర్థిక విధానాన్ని విమర్శించే వారిని అదుపులో పెట్టే అధికారం తనకు లభిస్తుందని ఆయన ఆశించవచ్చు. కాని ఇది కేవలము రాజకీయ దృష్టి, ఉత్తమ రాజనీతి దృష్ట్యా విచారించినట్లయితే, తాను లేకుండా జరగదనే పురుద్ఘాటన ఆయనకు సంశయ కారణము, భయ కారణము కాకమానదు 'నెహ్రూ స్వతంత్ర భారత ప్రథమ ప్రధానిలయి దాదాపు 11 సంవత్సరాలైంది. ఆనప్పటికీ పరిపాలన నెరపుతున్న పార్టీని కంట్రోలు చేయగలవారు ఇప్పటికీ మరెవ్వరు లేరు. ఇంతేగాక నెహ్రూ నాయకత్వం కిందకేంద్ర మంత్రివర్గ శాఖలైన విదేశాంగ శాఖను, ఆర్థిక, ప్లానింగు శాఖను నిర్వహించగల విశ్వాసపాత్రుడు గూడా లేడు. ప్రజా స్వామ్యానికట్టుబడి ఉన్న ప్రధానికి ఇది గర్వకారణమైనా, ప్రధాని ఆరోగ్యంపైనా శరీర దారుఢ్యంపై ఆధారపడే దుస్థితి దేశానికి ఎలా వచ్చిందో ఇది వెల్లడి చేస్తుంది, అని ఈ పత్రిక వ్రాసింది

మితిమీరిన ఆక్ట్రాయి పన్ను

ప్రభుత్వానికి శ్రీ కొత్తూరు సీతయ్యగుప్తగారి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 5

ఆంధ్రప్రదేశ్ గింజల, వర్తకాల సంఘ కార్యదర్శి, అసెంబ్లీ సభ్యుడూ అయిన శ్రీ కొత్తూరు సీతయ్యగుప్తగారు ఇలా వ్రాస్తున్నారు:

"తగ్గించబడిన ఆక్ట్రాయి రేట్లను అమలులోనికి తీసుకొని రావాలన్న ఆక్ట్రాయి జాయింట్ కమిటీ నిర్ణయాన్ని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పాటించక పోవటం విచారకరమైన విషయం. పై విధంగా పన్ను విధించటం వల్ల ప్రజల వ్యతిరేకులై ఉండగా కార్పొరేషన్ వారు ఈ విషయంలో ఎంతవరకు కృత కృత్యులు కాగలరో అర్థం కావడం లేదు. ఆక్ట్రాయి యిపన్ను విధింపు కొనుగోలుదార్లకు వెన్నుపోటు. ఇంతేగాక వ్యాపార వాణిజ్యాలు కూడా దెబ్బ తినగలవు ప్రతివస్తువుపైనా పన్ను విధించాలని కార్పొరేషన్ సంకల్పించినది మరో రాష్ట్రంలో ఎక్కడా ఇటువంటి పద్ధతి లేదు. తెలంగాణా ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతమనీ, పేద ప్రాంతమనీ, ప్రభుత్వం గమనించాలి. తెలంగాణా ప్రాంతంలో జీవన ప్రమాణాలు ఇప్పటికే పడిపోయినవి ఆక్ట్రాయిపన్ను విధించటంవల్ల తెలంగాణా ప్రాంతీయుల ఆర్థికస్థితి మరింత దెబ్బ తిన్నది. ఆక్ట్రాయిపన్ను విధించి పన్నుల భారాన్ని పెంచటంవల్ల వ్యాపారస్థులలోనే గాక సామాన్యప్రజానీకంలో కూడా అసంతృప్తి చెలరేగింది. ఇందు మూలంగా జంటనగరాలలో బహిరంగ సమావేశాలు జరగటం, ఆక్ట్రాయి పన్నుకు వ్యతిరేకత ప్రదర్శించటం జరుగుతున్నది.

"వ్యాపారస్థులు, సామాన్య ప్రజలు కూడా మనః పూర్వకంగా ఆక్ట్రాయి పన్ను విధింపు పట్ల వ్యతిరేకత ప్రదర్శిస్తున్నారన్న విషయం మునిసిపల్ కార్పొరేషన్ వారు దృష్టిలో పెట్టుకోవాలి కార్పొరేషన్ మరికొన్ని చర్యలు గైకొనటం, తత్ఫలితంగా ప్రజలు అందోళన ప్రదర్శించటం వంటి పరిస్థితులను ముందుగా నివారించటానికి, ప్రభుత్వం, కార్పొరేషన్ వారుపరిస్థితిని గురించి తీవ్రంగా ఆలోచించటం అవసరమని నా అభిప్రాయం

"అందు వలన ప్రస్తుత ఆక్ట్రాయి పన్ను విధానాన్ని రద్దుచేసి జాయింట్ కమిటీ నిర్ణయించిన విధంగా ఆక్ట్రాయి తగ్గింపు రేట్లను అమలు జరపాలని ప్రభుత్వానికీ, మునిసిపల్ కార్పొరేషన్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను.

వైస్‌ఛాన్సలర్ నియామక పద్ధతిలో మార్పు

ఆంధ్ర యూనివర్శిటీ సెనేట్ వ్యతిరేకత

వాల్తేరు, మే 5

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాలకు (ఆంధ్ర ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర ఒకేమాదిరి) నిబంధనావళిని రూపొందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని ఆంధ్ర యూనివర్శిటీ సెనేట్ నేడు వ్యతిరేకించినది.

గత శుక్రవారం నాడు జరిగిన ఒక అత్యవసర సమావేశంలో దీనికి సంబంధించిన తీర్మానం కూడా చేయబడినది.

మూడు విశ్వవిద్యాలయాలమధ్య విద్యా విషయకమైన సమన్వయం ఉండటం అవసరమే ఐతే నిబంధనావళి మట్టుకు ఒకే పద్ధతిలో ఉండవలసిన అవసరం లేదని ఆ తీర్మానంలో పేర్కొనబడినది.

మూడు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన నిబంధనావళిని సవరించటానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మూడు బిల్లులను ప్రకటించినది. యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌ను ముగ్గురు పేర్లకు తక్కువ కాకుండా ఉంటే జాబితానుంచి ఒక త్రిసభ్య కమిటీచే ఎన్నుకొనబడాలన్నది ప్రధాన సవరణ. కమిటీలోని ముగ్గురు సభ్యుల్లో ఇద్దరు సిండికేట్ చేత మూడవ సభ్యుడు ఛాన్సలర్ చేత నామినేట్ చేయబడతారు.

ఆంధ్ర యూనివర్శిటీ సెనేట్ పై సవరణను వ్యతిరేకించి, వైస్ ఛాన్సలర్ ఎన్నిక ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతి ప్రకారం సెనేట్ ద్వారా జరగాలని తీర్మానించినది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మే 5

ఆరంభ ధర	36. 42
ముగింపు ధర	36. 44

ఎగువసభ ఎన్నికల కార్యక్రమం

(1వ పేజీ తరువాయి)

ప్రతి పోలింగ్ కేంద్రంలోను పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల నియోజకవర్గాల నిమిత్తం విడివిడిగా మూడు గదులు ఏర్పాటు చేయబడతాయి.

స్థానిక సంస్థల నియోజక వర్గాలకు సంబంధించిన మొత్తం 31 స్థానాలకు కాంగ్రెసు పోటీ చేయటానికి నిశ్చయించుకొన్నది. పట్టభద్రులు, ఉపాధ్యాయులు నియోజక వర్గాలవిషయంలో మట్టుకు పార్టీ అభ్యర్థిపై పోటీ జరగరాదన్న అభిప్రాయాన్ని వెల్లడించినది. —

న్యూఢిల్లీ, మే 5

దేశంలో రెండవ నౌకా నిర్మాణ కేంద్రం స్థాపనకు సంబంధించిన బ్రిటిష్ సాంకేతిక కమిటీ నివేదిక మరోపక్షం రోజులలో అందగలదని ఆశించబడు తున్నది

కాఫీ, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి

అరకులోయలో ప్రయోగాలు

హైదరాబాదు, మే 5

అరకు లోయలో కాఫీ, మిరియాలు, అనాస, యాలకులు, రాపల్లియాసర్పెంటినా అనే హృద్రోగ నివారణౌషధాన్ని పండించడానికిగాను రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రయోగాలు ప్రారంభించినది.

ఒక వేళ ఈ ప్రయోగాలు ఫలిస్తే ఈ వస్తువులు మన రాష్ట్రంలోని వాతావరణంలో పండుతాయనే విషయం తెలుస్తుంది. గనుక ముందుముందు వీటిని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా పండించడానికి ప్రయోగాలు జరప వచ్చునట.

పాపికొండలు, మారేడుమల్లి, చింతపల్లి ప్రాంతాలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ వారు ఇప్పుడు తేయాకు మొక్కలను వేశారు

కలకత్తాలో కలరా వ్యాధి తగ్గుదల

కలకత్తా, మే 5

గత నెలరోజుల నుండి కలకత్తాలో ఉధృతంగా వ్యాపించిన కలరా వ్యాధి తగ్గుముఖం పట్టినదని నేడు అధికార పూర్వకంగా ప్రకటించబడినది.

మే 3వ తేదీతో అంతమైన వారంలో కలరావ్యాధి వల్ల మరణించిన వారి సంఖ్య 153 మాత్రమే. అంతకు క్రితం గల వారంలో మరణాల సంఖ్య 810.

గత నెల నుండి ఇంతవరకు మరణించిన వారిసంఖ్య 1,042.

1950వ సంవత్సరంలో కూడా కలకత్తాలో కలరా వ్యాధి వ్యాపించినది ఆ సంవత్సరంలో వ్యాధి సోకిన 9,531 మందిలోనూ 4,216 మంది మరణించారు.

వ్యాధులు వ్యాపించకుండా టీకాలు వేయటం, వీధులలో దినుసుండాకాలు అమ్మకుండా చర్యలు తీసుకొనటం, బస్తీ ప్రాంతంలో అవసరమైన త్రాగే నీటిని సరఫరా చేయటం మొదలైన చర్యలు తీసుకొనటంవల్ల వ్యాధి తగ్గుముఖం పట్టినదని అధికారులు ప్రకటించారు.

ప్రావిడెంట్ ఫండ్ సవరణ బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, మే 5

ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని ప్రభుత్వ యాజమాన్యం క్రింద, లేక స్థానిక అధికారులక్రింద ఉన్న అన్ని సంస్థలకు వర్తింప జేయటానికి సంబంధించిన సవరణ బిల్లును లోక్ సభ నేడు ఆమోదించినది.

పాకిస్తాన్ దుష్ప్రచారం

(1వ పేజీ తరువాయి)

సత్యాలను దృష్టిలోఉంచుకొని అవలంబించబడిందని ఆమె అన్నారు. ఈవిషయాలను గుర్తిస్తేనేకాని సమస్యను శాంతియుతంగాను శాశ్వతంగాను పరిష్కరించటం సాధ్యంకాదని కూడా ఆమె అన్నారు.

భద్రతామండలినుంచి కేసును ఉపసంహరించుకోరాదా అని శ్రీ భూపేష్ గుప్త అడిగారు. సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ఒకసమస్య భద్రతామండలికి సమర్పించబడిన తర్వాత దానిని ఉపసంహరించుకునే అవకాశం ఉత్పన్నం లేదని అన్నారు

భద్రతామండలిలో జరిగే చర్చలలో పాల్గొనడానికి విలేచినప్పుడు భారత దేశం, జమ్మూ. కాశ్మీర్‌లో దురాక్రమణ తొలగించాలనే విషయంపై కూడా చర్చ జరిపితేనే తాము చర్చలలో పాల్గొంటామని భద్రతామండలికి చెప్పాలని శ్రీ భూపేష్‌గుప్త అన్నారు భారతప్రభుత్వం తనవైఖరిని స్పష్టంగా వివరించినదని ఆయన అన్నారు. "అయితే ఏదో ఒక చౌకబారు సిద్ధాంతాన్నికాని, సమాధానాన్నికాని ప్రోత్సహించటం నాకిష్టం లేదు" అని ఆయన అన్నారు.

వినోదాన్నిచ్చే అద్భుతమైన చిత్రం

జెమినీ వారి

రాజ్ తిలక్

(హిందీ)

ప్రభాత్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-15, 9-30

తీరందాజ్ గుల్బర్గా — రాజ్ మహల్ జాల్నా

(Bahar)

దిగ్విజయమైన 6వ సంయుక్త వారం!

సెరాఫిన్ పిక్చర్స్ వారి

జిందగీ-యా-తుఫాన్

నటీనటులు: నూతన్, ప్రదీప్‌కుమార్, యాకుబ్, జానీవాకర్, మీనూముంతాజ్, లోటన్, ఓమ్‌ప్రకాశ్ తదితరులు

జమురుద్ హైదరాబాద్ (Cima) — అజంతా సికింద్రాబాద్ — లిబర్టీ నాందేడ్

— అమర్ పిక్చర్స్ రిలీజ్ —

శుక్రవారం 9-5-58 న బ్రహ్మాండమైన విడుదల!

ఇంతవరకు ఎవరిచేతకూడా నిర్మించబడని ఇతిహాసం

రవికళా చిత్ర సమర్పించు

రామ హనుమాన్ యుద్ధం

(హిందీ)

నటీనటులు: నిరూపరాయ్, మకహార్ దేశాయి, ప్రేమ్‌అదీబ్, దుర్గాఖోటే, మీనాబాజ్, ఖుజ్‌బల్

దర్శకత్వం, సంగీతం: ఎస్. ఎస్. త్రిపాఠి

రాయల్ హైదరాబాద్ (Trupix) — అజంతా సికింద్రాబాద్

— శ్రీ లక్ష్మి ఫిల్మ్స్ రిలీజ్ —

మే 9 వ తేదీన బ్రహ్మాండమైన విడుదల!

ప్రకాశ్ పిక్చర్స్ వారి

బాలయోగి (డుపమన్యు)

సులోచన, లలితాపావర్, కన్నయ్యాలాల్, జీవన్, మదన్‌పురి, గోదావర్‌శర్మ, అనిల్, ఇత్యాదులు

దర్శకత్వం: హర్‌సుఖ్‌భట్ — సంగీతం: చిత్రగుప్త

కమల్ హైదరాబాద్ (Cima) — అలంకార్ సికిందరాబాద్

కమల్ పిక్చర్స్ రిలీజ్

దేవికులం ఉపఎన్నిక

కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారానికి ఎస్. కె. పాటిల్

ఎర్నాకులం, మే 5

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి. కె. నాయర్ తరపున ప్రచారం చేయటానికిగాను కేంద్ర రవాణా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ దేవికులం నియోజక వర్గంలో మే 18 వ తేదీ నుండి మూడు రోజుల పాటు పర్యటించనున్నారు

కేంద్ర ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఎ. థామస్ కూడా ఇందు నిమిత్తమై వచ్చే వారం దేవికులం నియోజక వర్గంలో పర్యటిస్తారని భావించబడుతున్నది.

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జోసెఫ్ మథాన్ నేడు ఒక ప్రకటనలో పై విషయాలను వెల్లడించారు.

తమిళనాడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజారామ్ నాయుడు, మద్రాస్ పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ పి. కక్కన్ ఇంతకు ముందునుంచే ఈ నియోజక వర్గంలో ప్రచారం ప్రారంభించారు,